ప్రజాశక్తి

గురువారం 31 జులై 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు

ప్రకాశం బ్యారేజీకి పోటెత్తుతున్న వరద

పులిచింతల నుంచి 3.24 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల - కృష్ణా తీరంలో పైర్లకు ముంపు బెడద

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కృష్ణా తీర ప్రాంతానికి ముంపు బెడద పొంచి ఉంది. ఎగువ నుంచి భారీగా వరద ప్రవాహం వస్తోంది. ఏకకాలంలో నాగార్జున సాగర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజి గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఇప్పటికే పులిచింతల నుంచి బుధవారం 3 లక్షల నీరు దిగువకు విడుదల చేశారు. దీంతో దాచేపల్లి నుంచి రేపల్లే వరకు కృష్ణా పరివాహక ప్రాంతంలో వరద నీరు చేరుతుండటంతో పొలాలు, ఇళ్ళు ముంపునకు గురయ్యే ప్రమాదం నెలకొంది. ప్రకాశం బ్యారేజికి గురువారం ఉదయం 3 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చే అవకాశం ఉండటంతో జిల్లాలోని తాడేపల్లి, కొల్లిపర, దుగ్గిరాల మండలాల్లోని నదీ పరివాహక ప్రాంతంలోని పలు గ్రామాలకు వరద నీరు రానుంది. పులిచింతల నుంచి 3 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల అవుతుండటం వల్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జలవనరుల శాఖ అధికారులు గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఎన్‌టిఆర్, కృష్ణా జిల్లాల అధికారులకు సమాచారం అందించారు.

ప్రకాశం బ్యారేజ్ వద్ద పరిశీలిస్తున్న అధికారులు

సాగర్ జలాశయం నిండుకుండను తలపిస్తోంది. ప్రస్తుతం పులిచింతల నుంచి వచ్చిన నీరు వచ్చినట్టు విడుదల చేస్తుండటంతో బుధవారం ప్రకాశం బ్యారేజి గేట్లు ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్టు దిగువకు విడుదల చేస్తున్నారు. పట్టిసీమ నుంచి ప్రకాశం బ్యారేజికి వస్తున్న గోదావరి జలాల విడుదలను నిలిపివేయాలని అధికారులు నిర్ణయించారు. ఇప్పటికే డెల్టా కాల్వలకు 10,159 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. బుధవారం రాత్రి 9 గంటలకు జలవనరుల శాఖ అధికారులు అందించిన సమాచారం ప్రకారం శ్రీశైలంకు ఈ సీజన్‌లో రికార్డు స్థాయి వరద వస్తోంది. ప్రస్తుతం 3,06,855 క్యూసెక్కులు వస్తుండగా 3,17,542 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్‌కు ప్రస్తుతం 2,82,124 క్యూసెక్కుల నీరు వస్తుండగా 3,11,424 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పులిచింతలకు ఎగువ నుంచి 2,97,665 క్యూసెక్కుల నీరు వస్తుండగా 3,24,870 క్యూసెక్కుల నీటిని ప్రకాశం బ్యారేజికి విడుదల చేశారు. దీంతో ప్రకాశం బ్యారేజికి వరద పోటెత్తుతోంది. గురువారం ఉదయం 3.24 లక్షల క్యూసెక్కుల నీరు ఒకేసారి వస్తే వెంటనే అన్ని గేట్లు ▶ 2లో

అన్నదాత సుఖీభవ అర్హుల జాబితాను పరిశీలిస్తున్న కలెక్టర్... వినతిపత్రం ఇస్తున్న కౌలురైతు సంఘం నాయకులు

ఈకెవైసికి గడువు నేటితో ఆఖరు

- అన్నదాత సుఖీభవకు ఎంపికైనవారంతా పూర్తి చేసుకోవాలి : కలెక్టర్
- కౌల్దార్లకు గుర్తింపుకార్డులు, పథకాలు కోసం కౌలురైతు సంఘం వినతి

ప్రజాశక్తి - దుగ్గిరాల

అన్నదాత సుఖీభవ పథకం అర్హత జాబితాలో ఈకేవైసీ పెండింగ్‌లో ఉన్న రైతులు వెంటనే సమీపంలోని రైతు సేవా కేంద్రాల్లో పూర్తి చేసుకోవాలని గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి సూచించారు. మండలంలోని చిలూవూరులో రైతు సేవా కేంద్రాన్ని, కంఠంరాజు కొండూరులో పీ4 నీడ్ అసెస్మెంట్ సర్వేను కలెక్టర్ బుధవారం పరిశీలించారు. చిలువూరులో రైతుసేవా కేంద్రంలో ప్రదర్శించిన అన్నదాత సుఖీభవ పథకం అర్హుల జాబితాను పరిశీలించారు. ఈకేవైసీకి గడువు గురువారంతో ముగుస్తున్నందున త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హతకు సంబంధించి అందించిన అర్జీలను మండల వ్యవసాయశాఖ అధికారి, తహశీల్దారు పూర్తి స్థాయిలో విచారించి పరిష్కరించాలన్నారు. అవసరాలకు అనుగుణంగా యూరియా సరఫరా చేయాలన్నారు. గ్రామానికి మంజూరైన వ్యవసాయ డ్రోన్ ను జిల్లా కలెక్టర్ రైతు గ్రూప్ సభ్యులకు అందించారు. కంఠంరాజు కొండూరులో ప్రభుత్వం, దాతలు, ప్రజలు భాగస్వామ్యం (పీ4) కార్యక్రమం నీడ్ అసెస్మెంట్ సర్వేను బంగారు కుటుంబాల ఇంటికి వద్దకు వెళ్ళి పరిశీలించారు. సొంత స్థలాలుండి పక్కా ఇళ్ళు లేని వారి ▶ 2లో

విద్యుత్ స్మార్ట్ మీటర్లపై ప్రజలకు వివరిస్తున్న సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి నేతాజి

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఉద్యమం

- 5న గ్రామగ్రామాన నిరసనల్లో ప్రజలంతా కలిసి రావాలి
- సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి నేతాజి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ప్రజలపై విద్యుత్ భారాలు, స్మార్ట్ మీటర్ల బిగింపును వ్యతిరేకిస్తూ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరుగే ఉద్యమాల్లో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ పిలుపునిచ్చారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా కుంచనపల్లిలో బుధవారం నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నుండి ట్రూ అప్, ఇంధన ఛార్జీల పేరుతో వేలకోట్లు వసూలు చేసిందని, స్మార్ట్ మీటర్లు కూడా పెడితే ప్రజల మెడకు ఉరితాళ్ళుగా మారే ప్రమాదం ఉందని అన్నారు. భవిష్యత్‌లో విద్యుత్ రంగం మొత్తం అదానీ చేతికి వెళ్తుందన్నారు. ఇప్పటికే ప్రజలు తమ సంపాదనలో ఎక్కువ భాగం విద్యుత్ వినియోగానికి ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందని, స్మార్ట్ మీటర్ల పెడితే ఎస్సీ, ఎస్టీలకు అమలు అవుతున్న ఉచిత విద్యుత్ పథకం రద్దువుతుందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో స్మార్ట్ మీటర్ల ప్రక్రియను వ్యతిరేకించిన కూటమి, నారా లోకేష్ నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత స్మార్ట్ మీటర్ల ప్రక్రియను చేపట్టటం దుర్మార్గమన్నారు. మోడీ విధానాలను గతంలో అధికారంలో ఉన్న వైసిపి, ప్రస్తుతం కూటమి ప్రభుత్వాలు అమలు చేస్తూ, ప్రజలను కష్టాల పాల్జేస్తున్నాయని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా 5వ తేదీన గ్రామగ్రామాన జరిగే నిరసనల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పి.కృష్ణ, నాయకులు డి.వెంకటరెడ్డి, ఎ.రంగారావు, ఎ.శ్రీనివాసరావు, కొండలరావు, బి.వెంకటేష్, ఎస్.భీమయ్య పాల్గొన్నారు.

లారీ ఢీకొని విద్యార్థి దుర్మరణం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, పొన్నూరు రోడ్డు ఆనందపేట వద్ద బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక విద్యార్థి మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం సాంబశివపేట భాష్యం స్కూలులో 9వ తరగతి చదువుతున్న షేక్ షాహిద్ అహ్మద్ (13) ఆనందపేటలో నివశిస్తున్నాడు. పెన్ను కోసం తన ఇంట్లోని ద్విచక్ర వాహనం తీసుకుని రోడ్డుపైకి వచ్చాడు. అతనికి ఎదురుగా రాంగ్ రూట్‌లో ఆటో రావడంతో కంగారుపడి వాహనం నుంచి కిందపడ్డాడు. ఈలోగా వెనుక నుంచి లారీ వచ్చి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి శవగారానికి తరలించారు. ట్రాఫిక్ తూర్పు విభాగం సిఐ అశోక్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఘటనా స్థలిలో విద్యార్థి మృతదేహం

ఎకరం పొలం కోసం తండ్రి హత్య
కొడుకుకు జీవితఖైదు

- 2 లో

పొగాకును పరిశీలిస్తున్న రైతుసంఘం నాయకులు

11 శాతం పొగాకుకే రూ.12 వేల ధర

- అమ్ముకోలేక ఖరీఫ్ పెట్టుబడికి రైతుల అవస్థ
- పెదనందిపాడు, ప్రత్తిపాడులోనూ కేంద్రాలు పెట్టి కొనుగోళ్లు వేగవంతం చేయాలి : రైతుసంఘం

ప్రజాశక్తి -పెదనందిపాడు

పొగాకు కొనుగోలును వేగవంతం చేయాలని, స్థానికంగా కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు డిమాండ్ చేశారు. పెదనందిపాడు, కాకుమాను మండలాల్లో రైతుల వద్ద ఉన్న పొగాకును రైతుసంఘం నాయకులు బుధవారం పరిశీలించి రైతులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. కాకుమానులో ఏర్పాటుచేసిన పొగాకు కొనుగోలు కేంద్రం గోదాము నిండిపోవడంతో రెండ్రోజుల నుండి కొనుగోళ్లు ఆపేశామని, పక్కన ఉన్న గోదాములో నిల్వ ఉన్న ధాన్యం బస్తాలు తొలగించి, 4వ తేదీన కొనుగోళ్లను పున: ప్రారంభిస్తామని అధికారులు చెప్పినట్లు నాయకులు తెలిపారు. రామారావు మాట్లాడుతూ ఇప్పటివరకు కాకుమాను కొనుగోలు కేంద్రంలో 172 మంది రైతుల వద్ద నుండి 3,582 పొగాకు బేళ్ల కొన్నట్లు తెలిపారన్నారు. అందులో 328 బేళ్ల రూ.12 వేలు చొప్పున, ▶ 2లో

11 శాతం పొగాకుకే రూ.12 వేల ధర

(మొదటి పేజీ తరువాయి)

1,888 బేళ్ల రూ.9 వేలు చొప్పున, 1366 బేళ్ల రూ.6 వేలు చెప్పున రైతులకు ధర లభించిందన్నారు. తద్వారా 11 శాతం పొగాకుకు మాత్రమే 12 వేల ధర వచ్చినట్లు చెప్పారు. పెదనందిపాడులో పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని స్థానిక ఎమ్మెల్యే బి.రామాంజనేయులు, మార్క్‌ఫెడ్ అధికారులు వివిధ సందర్భాల్లో చెప్పినా ఇంతవరకు పెట్టలేదని అన్నారు. ఎకరాకు రూ.1.20 లక్షలు పెట్టుబడి పెట్టిన రైతులు పొగాకు అమ్ముడుపోక, ఖరీఫ్ సీజన్ మొదలైన నేపథ్యంలో తిరిగి పంటలకు పెట్టుబడులు పెట్టుకోలేక సతమతమవుతున్నారని తెలిపారు. పెదనందిపాడుతోపాటు ప్రత్తిపాడులోనూ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతుల వద్ద ఉన్న పొగాకు మొత్తం త్వరగా కొనాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు కె.వెంకటశివరావు, డి.రమేష్‌బాబు, ఎన్.రాజేంద్ర, జె.రామారావు, ఎం.వెంకటేశ్వర్లు, డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఈకెవైసికి గడువు నేటితో ఆఖరు

(మొదటి పేజీ తరువాయి)

వివరాలను పీఎంవైఏ 2.0 సర్వేలో నమోదు చేసి ఇళ్ళు నిర్మించుకునేందుకు ఆర్థిక సహాయం మంజూరఅయ్యేలా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకానికి ఇప్పటి వరకు అర్హత ఉన్న దాదాపు లక్షమందికి పైగా రైతుల వివరాల జాబితాలను రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శనకు ఉంచామన్నారు. 360 మంది రైతుల ఈకేవైసీ పెండింగ్‌లో ఉందన్నారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకానికి పంట రుణాలు పొందిన రైతులందరినీ బ్యాంకుల ద్వారా నమోదు చేస్తామన్నారు. పంటల బీమా నమోదుకు మిర్చి పంటకు జులై 31 వ తేది, వరి పంటకు ఆగస్టు 15 తేది వరకు గడువని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి నాగేశ్వరరావు, సీపీఓ శేషశ్రీ, జిల్లా హౌసింగ్ అధికారి ప్రసాదు, దుగ్గిరాల తహశీల్దారు సునీత, ఎంపీడీవో శ్రీనివాసు, మండల వ్యవసాయ అధికారి విజయబాబు, చిలువూరు సర్పంచి మాణిక్యం, ఎంపీపీ జబీర్ పాల్గొన్నారు.

కౌలురైతు సంఘం వినతి : వ్యవసాయంలో కీలకపాత్ర పోషిస్తున్న కౌలురైతులందరికీ భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు, పంటరుణాలు ఇవ్వాలని కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి మన్నవ నాగమల్లేశ్వరరావు కోరారు. ఈ మేరకు కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. కౌల్దార్లకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తింపజేయాలన్నారు. ఈ-క్రాప్ బుకింగ్‌ను కౌలు రైతుల పేరుతోనే నమోదు చేయాలని, బీమానూ వారికే ఇప్పించాలని కోరారు. కులాలతో సంబంధం లేకుండా భూమిలేని ఓసి కౌలు రైతులకు దేవాదాయ భూమి కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ ఇవ్వాలన్నారు. ఈమేరకు వినతిపత్రాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం నాయకులు జె.పేమానందం, ఎం.స్టాలిన్, ఎం.బాబురావు, డి.బుజ్జి, కె.ప్రకాష్‌రావు పాల్గొన్నారు.

లంక వాసులు అప్రమత్తంగా ఉండండి

ప్రజాశక్తి - తుళ్లూరు

అయితే తుళ్లూరు మండలంలో కృష్ణా నదీ తీర ప్రాంతంలోని లంకల్లో నివాసం ఉంటున్నవారు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. తహశీల్దార్ హరిబాబు, ఎంపిడిఒ కె.శిల్ప, సిఐ శ్రీనివాసరావు రాయపూడి పెదలంకకు వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. స్థానికులతో మాట్లాడి ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని, ఎవరూ ఆందోళనకు గురికావొద్దని చెప్పారు. పశువుల రక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై పశు వైద్యశాల సహాయ సంచాలకులు మురళీకృష్ణ పలు సూచనలు చేశారు.

సాగర్ జలాశయానికి కొనసాగుతున్న వరద ప్రవాహం

సాగర్ 26 గేట్ల నుంచి నీరు విడుదల - ప్రకాశం బ్యారేజీ 70 గేట్లు ఎత్తి సముద్రంలోకి

ప్రజాశక్తి - విజయపురిసౌత్, తాడేపల్లి

నాగార్జున సాగర్ జలాశయానికి శ్రీశైలం నుంచి 2,82,364 లక్షల క్యూసెక్కుల భారీ వరద చేరుతుండటంతో బుధవారం సాగర్ 26 క్రస్టు గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. 16 గేట్లను 5 అడుగుల వరకు, 10 గేట్లను 10 అడుగుల వరకు ఎత్తి 2,65,816 లక్షల క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 28,826 క్యూసెక్కులు, కుడి కాల్వకు 8,144 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 7,272 క్యూసెక్కులు, ఎస్ఎల్బీసీకి 1800 క్యూసెక్కులు వదులుతున్నారు. మొత్తం అవుట్ ఫ్లోగా 3,12,158 లక్షల క్యూసెక్కులు విడుదలవుతోంది. సాగర్ ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు ఉండగా 586.20 అడుగుల వద్ద కొనసాగుతోంది. సాగర్ ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.5050 టీఎంసీలు కాగా301.3570 టీఎంసీల వద్ద ఉంది. మరోవైపు సాగర్ అందాలను చూసేందుకు పర్యాటకులు భారీగా తరలివస్తున్నారు. అనుపు, బుద్ధవనం, కొత్త వంతెన, పాత వంతెన తదితర ప్రాంతాల్లో పర్యాటకుల సందడి నెలకొంది. తెలంగాణ వైపు ఉన్న లాంచ్ స్టేషన్ టూరిజం ఏర్పాటు చేసిన లాంచీల్లో ఉత్సాహంగా ప్రయాణించారు.

70 గేట్లు ఎత్తి దిగువకు నీరు విడుదల

నాగార్జున సాగర్ నుండి నీటి విడుదలతో ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణానదికి వరదనీరు పోటెత్తింది. బ్యారేజీకి ఉన్న 70 గేట్లలో 50 గేట్లు అడుగుమేర, 20 గేట్లు రెండు అడుగుల మేర ఎత్తి 60 వేల 270 క్యూసెక్కులను బ్యారేజీ దిగువకు సముద్రంలోకి విడుదల చేస్తున్నట్లు బ్యారేజీ ఏఈ రాజేష్ తెలిపారు. కృష్ణా-పశ్చిమ డెల్టా, తూర్పు డెల్టా, రైవిస్, బందరు కాల్వలకు 16,729 క్యూసెక్కులను విడుదల చేస్తున్నట్లు చెప్పారు. బుధవారం రాత్రికి బ్యారేజీ వద్ద వరద నీటి మట్టం మరింత పెరిగే అవకాశం ఉందని, అయినా నదీ పరివాహక ప్రాంత ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు.

ప్రకాశం బ్యారేజీకి పోటెత్తుతున్న వరద

(మొదటి పేజీ తరువాయి)

పూర్తి స్థాయిలో ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్లు సముద్రంలోకి విడుదల చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.పులిచింతల నుంచి నీటి విడుదల ప్రవాహం భారీగా పెరిగితే ప్రకాశం బ్యారేజి ఎగువ, దిగువన పలు గ్రామాలు ముంపునకు గురికానున్నాయి. పల్నాడు జిల్లాలోని దాచేపల్లి నుంచి అమరావతి వరకు, గుంటూరు జిల్లాలోని తుళ్లూరు నుంచి కొల్లిపర వరకు, బాపట్ల జిల్లాలోని కొల్లూరు నుంచి రేపల్లె వరకు మొత్తం 14 మండలాల పరిధిలో దాదాపు 50 లంక గ్రామాలకు ముంపు సమస్య ఏర్పడనుంది. ఇప్పటికే సాగర్‌కు ఉన్న 26 క్రస్టు గేట్లు ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్, పులిచింతల జలాశయాలు నిండుకుండను తలపిస్తున్నాయి. ప్రస్తుతం శ్రీశైలంకు ప్రవాహం యథాతథంగా కొనసాగుతుండటం వల్ల మంగళవారం కల్లా పులిచింతల జలాశయానికి భారీ వరద వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో పులిచింతల ముంపు సమస్య రానుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ముంపు సమస్య ఉత్పన్నం అయితే ఇటీవలే సాగు చేసిన ప్రత్తి, శగన, మొక్కజొన్నతో పాటు ఉద్యాన పంటలకు నష్టం జరిగే అవకాశం ఉంది. ప్రధానంగా పులిచింతల ఎగువ, దిగువన కృష్ణా తీర గ్రామాల్లో ఇప్పటికే సాగు చేసిన పత్తిపంట నీటమునిగే అవకాశం ఉంది. డెల్టా ప్రాంతంలో వరి, పసుపు, ఇతర ఉద్యాన పంటలు నీట మునిగితే రైతులకు నష్టం జరుగుతుందని సర్వత్రా ఆందోళన నెలకొంది.

పొలం కోసం తండ్రి హత్య

కొడుకుకు జీవితఖైదు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆస్తి ఇవ్వలేదని తండ్రిని దారుణంగా హతమార్చిన కొడుకుకి జీవిత ఖైదుతోపాటు రూ.10 వేల జరిమానా విధిస్తూ నరసరావుపేట 13వ ఆదనపు సెషన్స్ కోర్టు బుధవారం తీర్పునిచ్చింది. నాదెండ్ల మండలం బుక్కాపురానికి చెందిన రోశయ్యకు మూడెక రాల పొలం ఉంది. ఆయనకు ఇద్దరు భార్యలు కాగా మొదటి భార్య కుమారునికి ఎకరం పొలం, రెండో భార్య కుమారుడైన గొట్టిపాటి కాంతారావుకు ఎకరం పొలం రాసి తాను ఒక ఎకరాన్ని అట్టిపెట్టు కున్నాడు. వ్యసనాలకు బానిసైన కాంతారావు మిగతా ఎకరం పొలాన్నీ తనకు ఇవ్వాలని తండ్రిని వేధించాడు. అయినా ఆయన వినక పోవడంతో 2019 మే 26న తండ్రిని శుభకార్యానికని బైక్‌పై ఎక్కించుకుని వెళ్లాడు. నాదెండ్ల- ఎండుగుంపాలెం మధ్యన నక్కవాగు వద్ద వాహనాన్ని ఆపిన కాంతారావు తండ్రి రోశయ్య గొంతుకోసి దారుణ హత్యకు పాల్పడ్డాడు. చిలకలూరిపేట రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేసి కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో శిక్ష విధిస్తూ జడ్జి నేతి సత్యశ్రీ తీర్పునిచ్చారు.

ప్రకటన

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, అద్దంకి

I.A. No: 15/2023
IN
O.S. No:85/2015

Between :
1) పోలూరి హైమావతి మరియు ఇంకొకరు .... పిటిషనర్స్/ వాదులు
And
1) పోలూరి యానాదిరావు(డైడ్) మరియు ఇంకొకరు ...... రెస్పాండెంట్స్ /ప్రతివాదులు

To
1) ఈమని నరేన్ చక్రవర్తి **(6వ రెస్పాండెంట్)**
S/o లేటు భాస్కర రావు
2) ఈమని గోపికృష్ణ **(7వ రెస్పాండెంట్)**
S/o లేటు భాస్కరరావు
1&2 R/o రాజుపాలెం గ్రామం,
పెదనందిపాడు మండలం, గుంటూరు జిల్లా.

పై నంబరు పిటిషన్ లో పై కోర్టు వారు మీకు ఎన్నిసార్లు పిటిషన్ నోటీసులు పంపిన ను తీసుకోకుండా ఇబ్బంది కలుగ చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు పిటిషన్ నోటీసులు జారీ అగునట్లుగా పై కోర్టు వారు ఉత్తర్వులు దయచేసినారు. మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల పైకోర్టులో 04-08-2025న ఉదయం 10.30 గంటలకు మీరు గానీ, మీతరపు వకీలు గానీ హాజరై తెలుపుకునేది. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలుసుకొనేది.

వాయిదా తేది 04-08-2025

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //

అద్దంకి **ఇట్లు**
తేది : 30-07-2025 **నాదెండ్ల హరిబాబు**
పిటిషనర్ తరఫు న్యాయవాది
అద్దంకి, బాపట్ల జిల్లా
సెల్ నెం: 9441521613

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1. శ్రీ అంజిరెడ్డి కొండమాడుగుల (ఋణగ్రహీత), ప్లాట్ నెం. 12, ఫ్లాట్ నెం. ఎఫ్1, జెపి నగర్, ఫేజ్ 2, చిల్డ్రన్స్ పార్క్ ఎదురుగా, మియాపూర్, తిరుమలగిరి, హైదరాబాద్, తెలంగాణ-500049. **2. శ్రీ అంజిరెడ్డి కొండమాడుగుల (ఋణగ్రహీత),** డి.నెం. 3-6ఎ, వెనిగండ్ల పోస్ట్, పెదకాకాని మండలం, గుంటూరు జిల్లా-522509. **3. శ్రీ అంజిరెడ్డి కొండమడుగుల (ఋణగ్రహీత),** శాండ్విక్ ఏషియా ప్రైవేట్ లిమిటెడ్, 34/35 కి.మీ, సంగారెడ్డి రోడ్డు, ముత్తంగి, పటాన్ చెరువు, మెదక్ జిల్లా-502300. **4. శ్రీమతి సుష్మా కొండమడుగుల (సహ-ఋణగ్రహీత),** ప్లాట్ నెం. 12, ఫ్లాట్ నెం. ఎఫ్1, జెపి నగర్, ఫేజ్ 2, చిల్డ్రన్స్ పార్క్ ఎదురుగా, మియాపూర్, తిరుమలగిరి, హైదరాబాద్, తెలంగాణ-500049. **5. శ్రీమతి సుష్మా కొండమడుగుల (సహ-ఋణగ్రహీత),** డి.నెం. 3-6ఎ, వెనిగండ్ల పోస్ట్, పెదకాకాని మండలం, గుంటూరు జిల్లా-522509. **6. శ్రీ దాస్ జయసింగ్ గూడూరు (హామీదారు),** డి.నెం. 8-1-89/3, ప్లాట్ నెం. 302, గాయత్రీ నగర్, గంగా రైస్ డిపార్ట్‌మెంట్ పైన, అల్లాపూర్ రోడ్డు, హైదరాబాద్, తెలంగాణ-500018. **7. శ్రీ దాస్ జయసింగ్ గూడూరు (హామీదారు),** డి.నెం. 8-19-33, స్టేషన్ రోడ్డు, రైతుల రంగా రోడ్డు, బాలాజీ రావు పేట, తెనాలి, ఆంధ్రప్రదేశ్-522202. **8. శ్రీ దాస్ జయసింగ్ గూడూరు (హామీదారు),** అనలిస్ట్, కంటెంట్ ఇంజనీర్, ఈఎం ఐడి: 305916, గ్లోబల్ లాజికల్ టెక్నలాజికల్ లిమిటెడ్, ప్లాట్ నెం. 590-ఎ, ఫేజ్ 1, రోడ్డు నెం. 31, జూబ్లీ హిల్స్, హైదరాబాద్-500033.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి శ్రీ అంజిరెడ్డి కొండమడుగుల కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.07-01-2020** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.15-06-2020** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఈ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఈ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 07-01-2020** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:
తెలంగాణ-501401, ఆర్ఆర్ జిల్లా, మేడ్చల్ మండలం, గౌడవెల్లి గ్రామం & గ్రామ పంచాయతీ, బాసరగడి హామ్లెట్, సర్వే నెం. 488/భాగం, 489/భాగం మరియు 490/భాగం, బ్లాక్ నెం.2, ప్లాట్ నెం. 1 & 2 భాగం, బిల్టప్ ఏరియా 3173 చ.అ.లుతో అవిభాజ్యపు వాటా 235 చ.గ.లలో మొదటి అంతస్తుతో గల నివాస ఫ్లాట్, ఫ్లాట్ నెం. బి-2 శ్రీ దాస్ జైసింగ్ గూడూరు గారికి చెందినది. **ఆస్తి హద్దులు: తూర్పు:** పొరుగువారి ఖాళీ స్థలం, **దక్షిణం:** మొక్కలు ఉన్న స్థలం, **పడమర:** పొరుగువారి ఖాళీ స్థలం, **ఉత్తరం:** రోడ్డు. **ఫ్లాట్ హద్దులు: తూర్పు:** ఖాళీ స్థలం, **దక్షిణం:** బాల్కనీ మరియు బ్లాక్ నెం. 1, **పడమర:** బాల్కనీ మరియు ఖాళీ స్థలం, **ఉత్తరం:** మెట్లు, కారిడార్ & ఖాళీ స్థలం.

తేది: 17.07.2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1. శ్రీ దాస్ జయసింగ్ గూడూరు (ఋణగ్రహీత), డి.నెం. 8-1-89/3, ప్లాట్ నెం. 302, గాయత్రీ నగర్, గంగా రైస్ డిపార్ట్‌మెంట్ పైన, అల్లాపూర్ రోడ్డు, హైదరాబాద్, తెలంగాణ -500018. **2. శ్రీ దాస్ జయసింగ్ గూడూరు (ఋణగ్రహీత),** డి.నెం. 8-19-33, స్టేషన్ రోడ్డు, రైతు రంగా రోడ్డు, బాలాజీ రావు పేట, తెనాలి, ఆంధ్రప్రదేశ్-522202. **3. శ్రీ దాస్ జయసింగ్ గూడూరు (ఋణగ్రహీత),** అనలిస్ట్, కంటెంట్ ఇంజనీర్, ఈఎం ఐడి: 305916, గ్లోబల్ లాజికల్ టెక్నలాజికల్ లిమిటెడ్, ప్లాట్ నెం 590-ఏ, ఫేజ్ 1, రోడ్డు నెం. 31, జూబ్లీ హిల్స్, హైదరాబాద్-500033. **4. శ్రీమతి కాకుమాను సంధ్య (సహ-ఋణగ్రహీత),** డి.నెం. 8-1-89/3, ప్లాట్ నెం. 302, గాయత్రీ నగర్, గంగా రైస్ డిపార్ట్‌మెంట్ పైన, అల్లాపూర్ రోడ్డు, హైదరాబాద్, తెలంగాణ-500018. **5. శ్రీమతి కాకుమాను సంధ్య (సహ-ఋణగ్రహీత),** డి.నెం. 8-19-33, స్టేషన్ రోడ్డు, రైతు రంగా రోడ్డు, బాలాజీ రావు పేట, తెనాలి, ఏపి-522202. **6. కాకుమాను సంధ్య (సహ-ఋణగ్రహీత),** తండ్రి: కాకుమాను మురళీ మోహన్, 10-3-109/డి, విద్యానగర్, కరీంనగర్-505001. **7. శ్రీ అంజిరెడ్డి కొండమడుగుల (హామీదారు),** ప్లాట్ నెం. 12, ఫ్లాట్ నెం. ఎఫ్1, జెపి నగర్, ఫేజ్ 2, చిల్డ్రన్స్ పార్క్ ఎదురుగా, మియాపూర్, తిరుమలగిరి, హైదరాబాద్, ఏపి-500049. **8. శ్రీ అంజిరెడ్డి కొండమాడుగుల (హామీదారు),** డి.నెం. 3-6ఏ, వెనిగండ్ల పోస్ట్, పెదకాకాని మండలం, గుంటూరు జిల్లా-522509. **9. శ్రీ అంజిరెడ్డి కొండమడుగుల (హామీదారు),** శాండ్విక్ ఏషియా ప్రైవేట్ లిమిటెడ్, 34/35 కి.మీ, సంగారెడ్డి రోడ్డు, ముత్తంగి, పటాన్ చెరువు, మెదక్ జిల్లా-502300.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి శ్రీ దాస్ జయసింగ్ గూడూరు కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.07-01-2020** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.15-06-2020** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఈ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఈ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 07-01-2020** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:
తెలంగాణ-501401, ఆర్ఆర్ జిల్లా, మేడ్చల్ మండలం, గౌడవెల్లి గ్రామం & గ్రామ పంచాయతీ, బాసురగడి హామ్లెట్, సర్వే నెం. 488/భాగం, 489/భాగం మరియు 490/భాగం, బ్లాక్ నెం.2, ప్లాట్ నెం. 1 & 2 భాగం, బిల్టప్ ఏరియా 3173 చ.అ.లుతో అవిభాజ్యపు వాటా 235 చ.గ.లలో గ్రౌండ్ ఫ్లోర్‌తో గల నివాస ఫ్లాట్, ఫ్లాట్ నెం. బి-1 శ్రీ దాస్ జైసింగ్ గూడూరుకు చెందినది. **ఆస్తి హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 3 యొక్క ఆస్తి, **దక్షిణం:** అటవీ భూమి అయిన ఆస్తి, **పడమర:** పొరుగువారి అపార్ట్‌మెంట్స్ యొక్క ఆస్తి, **ఉత్తరం:** రోడ్డు. **ఫ్లాట్ హద్దులు: తూర్పు:** ఖాళీ స్థలం, **దక్షిణం:** ఖాళీ స్థలం, **పడమర:** ఖాళీ స్థలం, **ఉత్తరం:** మెట్లు, కారిడార్.

తేది: 17.07.2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

CHANGE OF NAME

I, VADA YOGANANDA SAILAJA, W/o Rama Krishna Vada, residing at D.No: 3-29-225, Krishna Nagar Main Road, Beside Park, GUNTUR-522 006, Andhra Pradesh., have changed my name from the existing **YOGANANDA LAKSHMI SAILAJA** to **"VADA YOGANANDA SAILAJA"** as per affidavit dated: 14-16-2025 executed in presence of Notary Public, Guntur.

జనరల్ నోటీస్

మహారాజ శ్రీ గురజాల సివిల్‌జడ్జ్ (సీనియర్ డివిజన్) గారి కోర్ట్ లో

I.P.NO : 42 / 2025

Between :

గుర్రం అమర గురు సతీష్ ...... పిటిషనర్

మరియు

1.రుద్రు రవి తేజ మరియు ఇతరులు ... రెస్పాండెంట్స్

To :

R1: రుద్రు రవి తేజ, S/o నరసింహ రావు, ఫైనాన్సియర్, R/o పల్లెగుంత గ్రామం, గురజాల మండలం, పల్నాడు జిల్లా.
R2: బాతు లక్ష్మయ్య, S/o సైదులు, ఫైనాన్సియర్, R/o మిరియాల గ్రామం, కారంపుడి మండలం, పల్నాడు జిల్లా.
R3: యలగా లక్ష్మయ్య, S/o కోటయ్య, ఫైనాన్సియర్, R/o గురజాల గ్రామం మరియు మండలం, పల్నాడు జిల్లా.
R4: బవరిశెట్టి సురేశ్, S/o గురువులు, ఫైనాన్సియర్, R/o గురజాల గ్రామం మరియు మండలం, పల్నాడు జిల్లా.
R5: వట్టికొండ సైదయ్య, S/o నరసింహ రావు, ఫైనాన్సియర్, R/o పులిపాడు గ్రామం, గురజాల మండలం, పల్నాడు జిల్లా.
R6: పరిమి రామారావు, S/o కోటయ్య, ఫైనాన్సియర్, R/o పులిపాడు గ్రామం, గురజాల మండలం, పల్నాడు జిల్లా.
R7: కొంద్రు రామారావు, S/o సైదయ్య, ఫైనాన్సియర్, R/o పులిపాడు గ్రామం, గురజాల మండలం, పల్నాడు జిల్లా.
R8: వీరల కోటేశ్వరరావు, S/o కాళిదాసు , ఫైనాన్సియర్, R/o పులిపాడు గ్రామం, గురజాల మండలం, పల్నాడు జిల్లా.
R9: యలహ అమరయ్య, S/o కోటయ్య , ఫైనాన్సియర్, R/o గురజాల గ్రామం మరియు మండలం, పల్నాడు జిల్లా.
R10: అన్నందాసు నాగరాజు, S/o ముత్తయ్య, ఫైనాన్సియర్, R/o పులిపాడు గ్రామం, గురజాల మండలం, పల్నాడు జిల్లా.
R11:కట్టమూరి సత్యనారాయణ, S/o వీర రాఘవులు, ఫైనాన్సియర్, R/o పులిపాడు గ్రామం, గురజాల మండలం, పల్నాడు జిల్లా.
R12: చింతా ప్రసాద్, S/o హనుమంత రావు, ఫైనాన్సియర్, R/o గురజాల గ్రామం మరియు మండలం, పల్నాడు జిల్లా.
R13: కొత్త రామారావు, S/o సాయన్న, ఫైనాన్సియర్, R/o జెట్టిపాలెం గ్రామం, రెంటచింతల మండలం, పల్నాడు జిల్లా.
R14: ఆతుకూరి నాగేశ్వరరావు, S/o జగ్గయ్య, ఫైనాన్సియర్, R/o గురజాల గ్రామం మరియు మండలం, పల్నాడు జిల్లా.
R15: చలగపల్లి రమేశ్, %S/o వెంకటేశ్వర్లు, ఫైనాన్సియర్, R/o గోట్టెముక్కల గ్రామం, గురజాల మండలం, పల్నాడు జిల్లా.
R16: కొత్త శేఖర్, S/o హనుమంత రావు, ఫైనాన్సియర్, R/o గురజాల గ్రామం మరియు మండలం, పల్నాడు జిల్లా.
R17: పెరుమాల వెంకటేశ్వర్లు, S/o కృష్ణమూర్తి, ఫైనాన్సియర్, R/o రెంటచింతల గ్రామం మరియు మండలం, పల్నాడు జిల్లా.
R18: వేముల లక్ష్మణ్, S/o శ్రీనివాస రావు, ఫైనాన్సియర్, R/o మాచర్ల గ్రామం మరియు మండలం, పల్నాడు జిల్లా.
R19: తాటి భాస్కర్ రెడ్డి, S/o కొండా రెడ్డి, ఫైనాన్సియర్, R/o అంజనాపురం గ్రామం, గురజాల మండలం, పల్నాడు జిల్లా.
R20: మేకల శేసి రెడ్డి, S/o చిన కోటి రెడ్డి, ఫైనాన్సియర్, R/o అంజనాపురం గ్రామం, గురజాల మండలం, పల్నాడు జిల్లా.
R21: బూడపాటి శ్రీను, S/o రాఘవ రావు, ఫైనాన్సియర్, R/o పులిపాడు గ్రామం, గురజాల మండలం, పల్నాడు జిల్లా.
R22: షేక్ నభి, S/oపీరా సాయిబు, ఫైనాన్సియర్, R/o పులిపాడు గ్రామం, గురజాల మండలం, పల్నాడు జిల్లా.
R23: రాచకొండ శ్రీను, S/o వెంకటేశ్వర్లు, ఫైనాన్సియర్, R/o అంజనాపురం గ్రామం, గురజాల మండలం, పల్నాడు జిల్లా.
R24: చల్లా అనిల్, S/oపిచ్చయ్య, ఫైనాన్సియర్, R/o గురజాల గ్రామం మరియు మండలం, పల్నాడు జిల్లా.
R25: పంది లచ్చయ్య, S/o వెంకయ్య, ఫైనాన్సియర్, R/o రెంటచింతల గ్రామం మరియు మండలం, పల్నాడు జిల్లా.
R26: బొడ్డు శివరామక్రిష్ణ, S/o లక్ష్మీ నారాయణ , ఫైనాన్సియర్, R/o చర్లగుడిపాడు గ్రామం, గురజాల మండలం, పల్నాడు జిల్లా.
R27: గొరిగా అమర నాగేశ్వర రావు, S/o రామరావు, ఫైనాన్సియర్, R/o పులిపాడు గ్రామం, గురజాల మండలం, పల్నాడు జిల్లా.
R28: గొంగటి మల్లా రెడ్డి , ఫైనాన్సియర్, R/o జంగమహేశ్వర పురం గ్రామం, గురజాల మండలం, పల్నాడు జిల్లా.
R29 : తొడిచర్ల మరియ దాసు , S/o యోహాను, R/o గోలి గ్రామం, రెంటచింతల మండలం, పల్నాడు జిల్లా.
R30: షేక్ బాజీ, R/o పోలీస్ స్టేషన్ ప్రక్కన, గురజాల, గురజాల మండలం, పల్నాడు జిల్లా.
R31: యేచూరి మని దీప్, S/o లక్ష్మీ నారాయణ , రిపోర్టర్, R/o గాంధీ బొమ్మ సెంటర్, గురజాల గ్రామం మరియు మండలం, పల్నాడు జిల్లా.

పై నెంబర్ ఐ.పి. లోని పిటిషనర్ తనను ఇన్సాల్వెంట్ గా డిక్లేర్ చేయమని కోరుతూ పిటిషన్ దాఖలు చేసియున్నందున సదరు పిటిషన్ పై ఎవరైనా ఆక్షేపణలు ఉన్న యడల తెలుపుకొనవలసినదిగా కోరుతూ శ్రీ కోర్ట్ వారు జనరల్ నోటీస్ నిమిత్తం ది. 23-10-2025 వాయిదా వేసినారు. కావున ఆ రోజు ఉదయం గం॥ 10:30 లకు స్వయం గా కానీ లాయర్ గారి ద్వారా కానీ హాజరై తమకు గల ఆక్షేపణలు తెలియచేయగలరు, లేని ఎడల మీ పరోక్షమున తీర్మానము చేయుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్ట్ వారి ఉత్తర్వుల ప్రకారము)

వాయిదా తేది : 23-10-2025.

గూడూరు శ్రీనివాసరావు,
మిర్యాలగూడ.
కామిశెట్టి నాగలక్ష్మి,
గురజాల,
పిటిషనర్ తరపు న్యాయవాదులు.

మద్యం,ధూమపానికి దూరంగా ఉండాలి

లలిత గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ రాఘవశర్మ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుండె నొప్పి రాకుండా ప్రతి ఒక్కరూ తమ ఆహారపు అలవాట్లు, జీవనశైలి మార్చుకోవాలని ప్రముఖ గుండె వైద్య నిపుణులు, లలిత సూపర్ స్పెషాలిటీస్ హాస్పిటల్ - లలిత గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ రాఘవ శర్మ సూచించారు. గుంటూరు కొత్తపేట మల్లయ్య లింగభవన్ ఆంధ్రప్రదేశ్ యూనియన్ అఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ నగరకమిటీ ఆధ్వర్యంలో లలిత హాస్పిటల్ వారి జర్నలిస్ట్ రాయితీ హెల్త్ కార్డులను బుధవారం ఆయన పంపిణి చేశారు. రాత్రి, పగలు తేడాలేకుండా కష్టపడుతున్న జర్నలిస్టులు దూమపానం, మద్యంకు దూరంగా ఉండాలన్నారు. ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం ద్వారా కుటుంబ సభ్యులకు మేలు చేసిన వారు అవుతారన్నారు. డాక్టర్ రాఘవశర్మ ని నగర కమిటీ అధ్యక్షులు కిరణ్, కార్యదర్శి ఫణి కుమార్ కమిటీ సభ్యులు దుశ్శాలువాతో చిరు సత్కారం చేసారు యూనియన్ అధ్యక్షులు నాగుల్ మీరా, జిల్లా కార్యదర్శి కె . రాంబాబు , జిల్లా కమిటీ సభ్యులు గిరిధర్ , పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఎంఇఒ ఖాళీలలో ఇన్‌ఛార్జుల నియామకం

ప్రజాశక్తి-గుంటూరు

ఉమ్మడి జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న మండల విద్యాశాఖ అధికారుల పోస్టులను పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు పూర్తి అదనపు బాధ్యతలు(ఎఫ్ఎసి) అప్పగిస్తూ పాఠశాల విద్య గుంటూరు జోన్, రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఉత్తర్వులు విడుదల చేశారు. కాగా జోన్ పరిధిలోని మూడు ఉమ్మడి జిల్లాలో 18 ఖాళీలను భర్తీ చేశారు. గుంటూరు జిల్లాలో తుళ్లూరు మండలానికి ఎన్.అజయ్ కుమార్, పొన్నూరుకు డి.రాజు, మంగళగిరికి ఎన్.ఉషాకుమారి, పల్నాడు జిల్లాలో అమరావతి మండలానికి కెఎస్ఎన్ ప్రసాద్, కారంపూడికి జె.అనిల్‌కుమార్, క్రోసూరు జి.కృష్ణ, ముప్పాళ్ల పి.సుధారాణి, నూజెండ్ల కె.సత్యనారా యణ, బాపట్ల జిల్లాలోని చుండూరు ఎంఇఒగా జె.సుదేష్‌బాబు నియమితులయ్యారు.

ఇసుక ట్రాక్టర్ల హోరు.. ప్రమాదాల జోరు

అడ్డగోలుగా వాహనాల నిలుపుదల - ప్రమాదమని తెలిసినా పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - తెనాలి : పట్టణంలో ఇసుక ట్రాక్టర్ల హవా జోరుగా కొనసాగుతుంది. పరిమితికి మించిన లోడుతో ప్రయాణిస్తూ కనీస నిబంధనలు కూడా పాటించకపోగా, వాహనాల నిలుపుదల లోనూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. రోడ్డుకి నలు వైపులా ఇసుక ట్రాక్టర్లను అడ్డగోలుగా నిలుపుతున్నారు. ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రమాదం అని తెలిసినా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ వ్యవహారానికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. తెనాలిలో ప్రజల సౌకర్యం కంటే వ్యాపారుల స్వార్ధమే ముఖ్యమైన రీతిగా వ్యవహరిస్తున్నారు. అధికారులకు కూడా ఈ పోకడలను చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా కొల్లూరు సమీపంలోని ఇసుక రీచ్ ల నుంచి తెల్లవారి పాటికే పట్టణానికి ఇసుక ట్రాక్టర్లు అధిక సంఖ్యలో చేరుతున్నాయి. పరిమితికి మించి ట్రక్కులలో ఇసుకను భర్తీ చేసి, స్పీకర్ల సౌండ్ లో పాటలు వింటూ వెనక వస్తున్న వాహన చోదకులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. పైగా ఇసుక గాలికి లేచి ప్రయాణికుల కళ్ళలో పడకుండా ఉండేం దుకు ట్రక్కు పై టార్పాలిన్ కప్పాలి. దీనికి బదులు కొందరు ఒక ప్లాస్టిక్ గోతాన్ని కప్పుతున్నారు. కొందరైతే ఇసుకపై ఏమీ కప్పకుండానే వెళుతున్నారు. ఈ ట్రాక్టర్ల వెనుక ప్రయాణం నరకప్రా యమే. ఇక వీరంతా వైకుంఠపురం బ్రిడ్జి దాటగానే కబేళా వంతెన వద్ద రోడ్డుకి నలువైపులా లోడ్ ట్రాక్టర్లను నిలిపి ఉంచుతున్నారు. పట్టణం లోని ఇసుక దందా నిర్వహించే వ్యాపారులు వారి వద్దకు వచ్చి ఇసుక కొనుగోలు చేయటం నిత్య కృత్యం. ఇక ప్రజల అసౌక ర్యాన్ని పరిశీలిస్తే తూర్పు, పడమర కాలువల అంచున రిటైనింగ్ వాల్ ఉంది. దీనికి తోడు లోడుతో వచ్చిన ఇసుక ట్రాక్టర్లను కూడా రిటైనింగ్ వాల్ పక్కనే నిలిపి ఉంచుతున్నారు. అది కూడా దాదాపు 100 మీటర్ల మేర నిలిపి ఉంచటంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవు తున్నాయి. పట్టణం లోని ముత్తింశెట్టి వారి పాలెం నుంచి తెనాలి-చందోలు మెయిన్ రోడ్డు మీదకు ఎక్కే వాహనాలకు, రోడ్డుపై వచ్చే వాహనాలు కనిపించవు. టర్నింగ్ లో వరుసగా ట్రాక్టర్లు నిలిపి ఉంచు తున్నారు. అదేవిధం గా మారీసు పేట నుంచి తెనాలి -చందోలు మెయిన్ రోడ్డు మీదకు వచ్చే వాహనాలకు కూడా రోడ్డు కనిపించని పరిస్థితి. తెల్లవారుజామున 5 గంటల నుంచి ఉదయం 10 గంటల వరకు ఇదే తంతు కొనసాగుతుంది. ఫలితంగా ఆటోలు, ద్విచక్ర వాహనాలు ఇక్కడ ప్రమా దాలకు గురైన సందర్భాలు అనేకం. పైగా ఉదయం పూట పాఠశాలలకు, కళాశాల లకు బైకులు, సైకిళ్ళ పై వెళ్లే విద్యార్థులు, హడావుడిగా వెళ్లే ఉద్యోగులు, వివిధ పనుల నిమిత్తం వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది లకు గురవుతున్నట్లు స్థాని కులు వాపోతున్నారు. అయితే వ్యాపారుల ధోరణి మాత్రం మాకు వ్యాపారమే ముఖ్యం అన్నట్లు వ్యవహ రిస్తున్నారని పలువురు అంటున్నారు. పలుమార్లు హెచ్చరించినా పట్టించు కోవడంలేదని, దీనిపై పోలీ సులు, రవాణా శాఖ అధికా రులు స్పందించి తగు చర్య లు తీసుకుని ప్రజలకు అసౌ కర్యం కలగకుండా చూడా లని వారు కోరుతున్నారు.

SUIT SUMMONS

IN THE COURT OF THE II ADDL. DIST. JUDGE : GUNTUR

O.S. No. 129 / 2021

Between:

Digila Bhavani Kumari and Another. ... Plaintiffs

And

Shaik Nagulmeera & Others .... Defendants

To,

D-1: Shaik Nagul Meera, S/o.Shaik Hussain Shariff, R/o.Door No.2-2-52, Main Road, Stambalagaruvu, Guntur.
D-3: Sri Shaik Rahamthulla, S/o. Late Shaik Khasim, R/o.Door No.2-6-63, Poleramma Street, 3rd line, Stambalagaruvu, Guntur.
D-4: Sri Pittala Venkata Rao, S/o.Venkateswarlu, R/o. Door No.4-74/2, Vemuluripadu(V),Phirangipuram (Md), Guntur Dt.
D-5: Sri Mamidala Srinivas, S/o.Samba Murthy, R/o. Door No.16-27-30/2,at Peddakota,OldGuntur,Guntur
D-6: Smt Badarupalli Sai Kala, W/o.Sankar, R/o. Door No.3-14-47, 1st line, Pattabhipuram, Guntur,
D-7: Sri Doddi Yugandhar Prasad, S/o.Mallikharjuna Rao, R/o.Flat No.TF-1, Tejaswi Homes, 3/1 Vidya Nagar, Guntur.
D-8: The Sub-Registrar, Nallapadu Sub-Registrar Office, Nallapadu, Guntur.
D-9: Vallapalli Riyana, W/o.Late Vallapalli Shaik Shariff, R/o. Lam(V), Tadikonda(Md) Guntur Dist.,
D-10: Shaik Yusuf. S/o.Late Vallapalli Shaik Ham Shariff, R/o.Lam(V), Tadikonda Mandal Guntur Dist.
D-11: Shaik Abbas, S/o. Late Vallapalli Shaik Ham Shariff,R/o.Lam (V), Tadikonda Mandal Guntur Dist.,

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని **ది:13-08-2025**కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున **ఉ.గం.10-30ని.**లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించ బడును. **(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)**

వాయిదా తేది:13-08-2025.

సి. నరేంద్ర బాబు, వాదుల తరపు అడ్వకేట్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు, సెల్: 9246485115

జనరల్ నోటీస్

మహారాజ శ్రీ గురజాల సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) గారి కోర్ట్ లో...

I.P. No. 50/2025

Between:

పెళ్ళూరి చిన కోటయ్య ....పిటిషనర్

మరియు

1)మొగిలి సామ్రాజ్యం మరియు ఇతరులు ....రెస్పాండెంట్స్

To:

R1) మొగిలి సామ్రాజ్యం, W/o రామయ్య, R/o. డోర్ నెం. 19-132/2, బ్రహ్మరెడ్డి కాలనీ, పిడుగురాళ్ల గ్రామం, పిడుగురాళ్ల మండలం, పల్నాడు జిల్లా.
R2) అంగడి శేషయ్య, S/o సాంబయ్య, R/o. డోర్ నెం. 11-200/24, S.T కాలనీ, రైల్వే స్టేషన్ దగ్గర, పిడుగురాళ్ల గ్రామం, పిడుగురాళ్ల మండలం, పల్నాడు జిల్లా.
R3) అఫీషియల్ రిసీవర్, డిస్ట్రిక్ట్ కోర్ట్ కాంప్లెక్స్, గుంటూరు.

పై నెంబర్ ఐ.పి. లోని పిటిషనర్ తనను ఇన్సాల్వెంట్ గా డిక్లేర్ చేయమని కోరుతూ పిటిషన్ దాఖలు చేసియున్నందున సదరు పిటిషన్ పై ఎవరైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలసినదిగా కోరుతూ శ్రీ కోర్టు వారు జనరల్ నోటీస్ నిమిత్తం ది. 28-10-2025 వాయిదా వేసినారు. కావున ఆ రోజు ఉదయం గం. 10:30 లకు స్వయం గా కానీ లాయర్ గారి ద్వారా కానీ హాజరై తమకు గల ఆక్షేపణలు తెలియచేయగలరు, లేని ఎడల మీ పరోక్షమున తీర్మానము చేయుదురని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్ట్ వారి ఉత్తర్వుల ప్రకారము)

వాయిదా తేది : 28-10-2025.

దుగ్గరాజు అనంత రామయ్య,
కామిశెట్టి నాగలక్ష్మి,
పిటిషనర్ తరపు న్యాయవాదులు, గురజాల,

వేలం ప్రకటన

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.NO.130/2023 in O.S. 511/2022

Between

Somarouthu Subba Rao, S/o Venkata Krishnaiah, Kuchellapadu Village ...DHR

And

Vellabati Kishore Babu, S/o John Yallabadu Village .... JDR

పై నెంబరు ఇ.పి.లో డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జెడిఆర్ స్వాధీనంలో గల ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారిచే ది. 22-8-2025వ తేదీ ఉదయం 10-30 గం.ల లగాయతు వేలం వేయబడును. కావలసినవారు శ్రీ కోర్టువారి ఎదుట హాజరై వేలంపాటలో పాల్గొని పాడుకొనవచ్చును.

షెడ్యూలు

Guntur district, Vemuru Mandal, Yellabadu Village, S.No. 341/1 - Extent : 0-02 cents of house site with house etc. there in bearing Door No.1-46, Bounded by :
East : Yallabati Santha Rao Property
South : Road
West : Pinnamaneni Ratnababu Property & Others
North : Katragadda Krishna Rao Property
with in these boundaries an extnt of 0-02 cents. of house site with house et. therein bearing door no. 1-46 (Asst. No.46)
DHR Value : Rs.60,000/-
Amina Value Rs. 45,000/-
Sale date : 22-8-2025
Further Hearing : 29-8-2025

నోట్ : ఇ.సి. దాఖలా అన్యాక్రాంతములు లేవు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

జి.రాంబాబు,
ఎన్.హరీష్,
డిహెచ్ఆర్ తరపు అడ్వకేట్స్,
తెనాలి. సెల్ : 9490224350

In The Court of The Civil Judge, (Senior Division) Kavali.

S.O.P.No. 1 / 2025

Between :
Garikapati Ravindra Devi,
W/o Late **Anand Daniel,**
R/o Janatha pet North, Kavali.
SPSR Nellore (Dt) - Petitioner

Vs

1) **Garikapati Veronica @ Kondapogu Chilakamma,**
W/o Late **Amrutharao,**
R/o D. No. 4-159,Harijanawada,
Siripuram (V),Medikonduru (M),
Guntur District. - Respondent
2) The **Sr. Divisional Manager,**
LIC of India, Divisional office,
Dargamitta, Nellore-524003.
- Respondent / Garnishee

జనరల్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా ఈ నంబరున పిటిషనరు అయిన గరికపాటి రవీంద్రా దేవి, మరణించిన గరికపాటి అమృత రావు అను వారికి వారసులమని, సదరు గరికపాటి అమృతరావు LIC of india కందుకూరు బ్రాంచ్ నందు అసిస్టెంట్‌గా పని చేస్తూ, తే01-08-2017దిన మరణించినందున, సదరు అమృతరావుకి పిటిషనర్ వారసురాలైనందున గరికపాటి అమృతరావుకి రావల్సిన డెత్ బెనిఫిట్స్ వగైరాలకు సంబంధించి మొత్తం బెనిఫిట్స్, పిటిషనర్ రాబట్టుకొనుటకు Succession Certificate కోరి, sec. 372 Indian Succession Act ప్రకారం పిటిషన్ దాఖలు చేసుకున్నందుకు గాను **తే11-08-2025ది**కి వాయిదావేయబడి ఉన్నది. కనుక ఇందు విషయమై ఎవ్వరికైనను ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల **ఆ దినం పగలు 10.30.గం.లకు** పై కోర్టుకు హాజరై, తమకు గల అక్షేపణలు తెలుపు కొనవలసినది.

వాయిదా: 11-08-2025

ఇట్లు,

M.సురేష్ కుమార్, B.A.L., B.L.,
J.శ్రీదేవి, B.A., L.L.B.,
పిటిషనర్ తరుపు న్యాయవాదులు, కావలి.

వేలం ప్రకటన

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.NO.218/2023 in O.S. 37/2021

Between

Anehe Naga Lakshmi W/o Venkata Rao, Tenali ...DHR

And

Manehala Lakshmi Kumari, W/o Late Srinivasa Rao, Tenali. .... JDR

పై నెంబరు ఇ.పి.లో డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జెడిఆర్ స్వాధీనంలో గల ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారిచే ది. 21-8-2025వ తేదీ ఉదయం 10-30 గం.ల లగాయతు వేలం వేయబడును. కావలసినవారు శ్రీ కోర్టువారి ఎదుట హాజరై వేలంపాటలో పాల్గొని పాడుకొనవచ్చును.

షెడ్యూలు

Guntur district, Duggirala Sub-Dist. Gudivada Gram Panchayat area, Gudivada Village.
(D.No. 89/B2- Ac.0-80 Cents in which an extent of Ac. 0-67 cents - and as per E-pass book - D.No. 89/B-2A- Ac.0-67 cents - wet land bounde by
East : Circar Poramboke,
South :Circar Poramboke,
West : Perikala Mohana Rao and others property
North : Karre Subba Rao Property and Circar kalva
with in these boundaries an extnt of Ac. 0-67 cents. of wet land with all eauementary rights, etc.
DHR Value : Rs.12,50,000/-
Amina Value Rs. 16,00,000/-
Sale date : 21-8-2025
Further Hearing : 28-8-2025

నోట్ : ఇ.సి. దాఖలా అన్యాక్రాంతములు లేవు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

జి.రాంబాబు,
ఎన్.హరీష్,
డిహెచ్ఆర్ తరపు అడ్వకేట్స్,
తెనాలి. సెల్ : 9490224350

మహారాజశ్రీ గురజాల సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

ఐ.పి.నెం.30/2025

బిట్వీన్:

నక్కా సైదా రావు ....పిటీషనరు

వర్సెస్

1) జాలే నరసింహా రావు,
2) పుసులూరి వెంకట అప్పయ్య,
3) చెరుకూరి అరుణ,
4) గొల్ల నాగేంద్ర బాబు,
5) నక్కా శ్రీనివాస రావు,
6) గంటా బ్రహ్మం,
7) సచ్చు శ్రీనివాస రావు,
8) చల్లపల్లి శంకర్,
9) చెరుకూరి నారాయణమ్మ,
10) ది అఫీసీయల్ రిసీవర్, గుంటూరు

.....రెస్పాండెంట్లు

పై నెంబరు ఐ.పి.లోని పిటీషనరు తనను ఇన్ సాల్వెంటుగా డిక్లేర్ చేయమని కొరుచూ దాఖలు చేసిన పిటిషనులో ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు వగైరాలు ఉంటే తెలుపుకొనవలసినదిగా శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తం ది.14-08-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

వేల్పుల గురు ప్రసాద్,
పిటీషనరు తరపు అడ్వకేట్,
గురజాల, పల్నాడు జిల్లా,
సెల్:8919496409

7 వారాల ఉపాధి హామీ కూలి రావాలి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి పి.మహేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంపిడిఒకు బుధవారం వినతిపత్రం ఇచ్చారు. మేలో చేసిన పనులు చేశారని, 10 వారాలు పని చేయగా 3 వారాల డబ్బులే విడతల వారీగా ఖాతాల్లో జమ చేశారని, మిగతా ఏడు వారాలు డబ్బులు ఇంకా జమ కాలేదని తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జె.భగత్, నాయకులు బి.రామారావు, కూలీలు ఉన్నారు.

చామర్రు రీచ్‌లో ఇసుక డంప్‌లు సీజ్

ప్రజాశక్తి - అచ్చంపేట

మండల పరిధిలోని చామర్రు గ్రామ పరిధిలోని నివాస గృహాలు సమీపంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను తహాశీల్దార్ కె.శ్రీనివాసరావు బుధవారం సీజ్ చేశారు. ప్రభుత్వం ఉచిత ఇసుకలో భాగంగా గృహ నిర్మాణ వినియోగాలకు ఇసుకను ట్రాక్టర్ ద్వారా తరలించుకోవచ్చని ఆదేశాలివ్వగా కొందరు అందుకు విరుద్ధంగా నిల్వ ఉంచి రాత్రి వేళల్లో లారీలకు లోడింగ్ చేస్తున్నారని చెప్పారు. అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు చామరులో సుమారు 30 కుప్పలకు, అంబడపూడి గ్రామంలో కూడా నిల్వలు ఉన్నాయని, వాటిని కూడా వారు సీట్ చేసినట్లు తెలిపారు. వీటన్నిటిని రెవెన్యూ మైనింగ్ పోలీస్ శాఖ అధికారులతో స్టింగ్ ఆపరేషన్ ద్వారా సీజ్ చేసినట్లు ఆయన వివరించారు. పట్టుబడిన ఇసుక డంపుల యజమానులకు నోటీసులు ఇస్తామని, అనంతరం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తర్వాత ఎన్టీఆర్ గృహ నిర్మాణాలకు రసీదుల ద్వారా అందిస్తామని చెప్పారు.

ఎర్రగడ్డ సుగాలీ కాలనీలో నీటి కష్టాలు

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలోని ఎర్రగడ్డ సుగాలీ కాలనీలో 15 రోజుల క్రితం నీటిమోటర్ కాలిపోవడంతో నీరు రాక కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపాలిటీ వారు రోజు మార్చి రోజు ట్యాంకురు ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. ట్యాంకు ద్వారా సరఫరా అవుతున్న నీళ్లు సరిపోక కాలనీ వాసులు అవస్థలు పడుతున్నారు. ఈ విషయం మున్సిపల్ సిబ్బందికి తెలిపినా పట్టించుకోవటంలేదని, ఉన్నతాధికారులైనా స్పందించి నీటి మోటారుకు మరమ్మతులు చేసి, నీటి సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

కాలు కదపలేం.. బండి నడపలేం..

- వినుకొండలో నిత్యం ట్రాఫిక్ దిగ్బంధనం
- రోడ్లపైనే వాహన పార్కింగ్
- డ్రెయినేజీలపై అక్రమ నిర్మాణాలు, సెల్లార్లలో షాపులు

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలో ట్రాఫిక్ సమస్య నిత్యకృత్యమైంది. జనాభాకు తోడు వాహనాల రద్దీ పెరగడంతో తరచూ ట్రాఫిక్ సమస్యలొస్తున్నాయి. వాహనాల మధ్య చిక్కుకుని కాలు కదపాలన్నా బండి నడపాలన్నా జనం యాతన పడుతున్నారు. పట్టణ ప్రధాన కూడలి శివయ్య స్థూపం, ఏనుగుపాలెం రోడ్డు, ముళ్లమూరు బస్టాండ్, నరసరావుపేట రోడ్లతోపాటు రద్దీగా ఉండే లాయర్ స్ట్రీట్, సురేష్ మహల్ రోడ్డు, బ్యాంకు బజార్, మెయిన్ రోడ్డు ఇతర ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య వలయంగా నెలకొంది. డ్రెయినేజీ కాల్వలపై భవనా నిర్మాణం, వ్యాపారాల నిర్వహణ, ప్రైవేటు వాహనాల నిలుపుదల ట్రాఫిక్ చిక్కులకు కారణమవుతున్నాయి. సురేష్ మహల్ రోడ్డు, లాయర్ స్ట్రీట్, బ్యాంకు బజార్, మెయిన్ బజార్లలో బ్యాంకులు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు తదితర వ్యాపార సముదాయాలు అధికంగా ఉండటంతో వేలాది వాహనాల రాకపోకలు జరుగుతుంటాయి. ఆయా ప్రాంతాల్లో సిసి రోడ్లకు ఆనుకొని నిర్మాణం వల్ల రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిపే స్థలం లేని కారణంగా రోడ్లపైనే పార్కింగ్ చేయాల్సి వస్తోంది. మున్సిపల్ కార్యాలయం వెనుక భాగంలో రోడ్డంతా వాహన పార్కింగ్‌తో నిండి ప్రజలు రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. వ్యాపార సముదాయాలు కలిగిన ఈ ప్రాంతాల్లో భవనాలకు అండర్ గ్రౌండ్ వాహన పార్కింగ్ సెల్లార్లున్నా వాటిని పార్కింగ్‌కు

ఉపయోగించకుండా షాపులకు అద్దెలకిచ్చారు.

డ్రెయినేజీలపై ఆక్రమణలు తొలగించాల్సిన మున్సిపల్ అధికారులు తరచూ ఆక్రమణల తొలగింపు పేరుతో మార్కింగ్‌లు వేసి భవన యజమానుల వద్ద లంచాలు పుచ్చుకోవడం పరిపాటైంది. సెల్లార్‌లో వ్యాపారాలు చేసేవారినీ ఇదేకోవలో బెదిరించి డబ్బులు గుంజడం మినహా సమస్య పరిష్కారానికి పూనుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల పట్టణంలో శివయస్థూపం వద్ద రోడ్డుకిరువైపులా ఆక్రమణ తొలగింపు అంటూ బయలుదేరిన మున్సిపల్ అధికారులు వారం తర్వాత మిన్నకుండిపోయారు. దీంతో మెట్లు, షెడ్ల నిర్మాణాలు మళ్లీ మొదలయ్యాయి. ఈ క్రమంలో మున్సిపల్, ట్రాఫిక్, పోలీసు శాఖలు సమన్వయంతో వ్యవహరించి పటిష్ట చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

కూలి రేట్ల కోసం యజమానులకు ప్రతిపాదన నోటీసులు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా సున్నం మిల్లు కార్మికులకు కూలి రేట్లు పెంచాలని కోరుతూ సిఐటియు డిమాండ్ చేసింది. ఈ మేరకు కార్మికులు నాయకులు పల్వరైజర్స్ అసోసియేషన్ యాజమాన్యానికి కూలి రేట్లు పెంపుదల ప్రతిపాదన వివరాలతో కూడిన డిమాండ్ నోటీసును బుధవారం అందజేశారు. పుల్లారావు, గోపి, రమేష్‌కు ఈ పత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి రెండేళ్లకోసారి జరిగే కూలిరేట్లు ఒప్పందం ముగిసే సమయం దగ్గర పడుతున్న తరుణంలో పెరుగుతున్న ధరలను దృష్టిలో పెట్టుకొని కార్మికులకు ప్రస్తుతం అమలవుతున్న రేట్లపై 50 శాతం పెంచాలని, పిఎఫ్, ఇఎస్ఐ వంటి చట్టపరమైన రమైన సౌకర్యాలు అమలు చేయాలని కోరారు. పని ప్రదేశంలో కార్మికులకు తాగునీరు, మరుగుదొడ్లు, విశ్రాంతి గదులు నిర్మించాలని, మాస్కులు, గ్లౌజులు వంటి భద్రతా సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు జె.జయరాజు, యతిరాజుల శివయ్య, చిట్టిబోయిన గిరిబాబు, నల్లమేకల ఎలమంద, కాకర్ల సాంబయ్య, బత్తుల కొండలు, రామారావు, షేక్ కాసిం సాహెబ్, ఆదాయం సాహెబ్ పాల్గొన్నారు.

పామాయిల్, ఉద్యాన పంటలతో రెట్టింపు ఆదాయాలు : జీవీ

ప్రజాశక్తి - వినుకొండ : రెట్టింపు ఆదాయాలు వచ్చే అవకాశాలున్న పామాయిల్, ఉద్యాన పంటలను సాగు చేయాలని రైతులకు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సూచించారు. ఎకరాకు రూ.లక్ష నుంచి లక్షన్నర వరకు ఆదాయం ఇచ్చే పామాయిల్ సాగు చేపట్టాలన్నారు. ఈపూరు మండల ఎ.ముప్పాళ్లలో మెగా పామాయిల్ ప్లాంటేషన్ ప్రోగ్రాం, రైతుల అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ ఈ పంట సాగులో చిన్న రైతులకు రూ.57వేల సాయం అందుతుందని, 90శాతం రాయితీతో డ్రిప్ ఇరిగేషన్ సామగ్రి ఇస్తున్నారని, మొక్కలు ఉచితంగా అందిస్తున్నారని, ఎరువులు వేసేందుకు, గుంతలు తీసేందుకు కూడా ప్రభుత్వమే డబ్బులు ఇస్తోందన్నారు. దేశంలో అత్యధికంగా పామాయిల్ ఎగుమతి చేస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, పల్నాడు ప్రాంతంలోనూ పామాయిల్ సాగుకు ఎంతో అనుకూలమైన నేలలు ఉన్నాయని చెప్పారు.

నష్టపరిహారం పెంచాలని రైతుల ఆందోళన

ప్రజాశక్తి- రెంటచింతల

మండలంలోని పాల్వాయి జంక్షన్ సమీపంలో 167 ఎడి జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం పంపిణీలో జాప్యం జరగడంతో పాటు ప్రభుత్వం తక్కువగా చెల్లిస్తున్న పరిహారం తమకు వద్దంటూ పలువురు రైతులు బుధవారం సాయంత్రం బైపాస్ రోడ్డు నిర్మాణం వద్ద కొద్దిసేపు నిరసనకు దిగారు. ఏ వాహనమూ వెళ్లడానికి వీల్లేదని పనులు జరుగుతున్న వాహనాలన్నింటినీ నిలిపివేశారు. పాశం లచ్చిరెడ్డితో పాటు రైతులు మాట్లాడుతూ నర్సరీ నిర్వాహకులకు రూ.1.37 కోట్ల వరకు పరిహారం చెల్లించారని, వాస్తవంగా భూములు కోల్పోయిన రైతులకు రిక్తహస్తం చూపిస్తున్నారని మండిపడ్డారు. మార్కెట్ విలువ ప్రకారం రూ.2.10 చెల్లించాల్సిందేనని పట్టుబట్టారు. దీనిపై గతనెల 12న ధర్నా చేయా ఎకరాకు రూ.38.20 లక్షలతోపాటు 20 శాతం అధికంగా ఇస్తామని అధికారులు హామీనిచ్చారని, ఇప్పటికీ అది నెరవేరలేదని ఆవేదన వెలిబుచ్చారు.

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా సంతకాలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

తమ ఇళ్లకు అదాని స్మార్ట్ మీటర్ల పెట్టొద్దని కోరుతూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రజల నుండి బుధవారం సంతకాలు సేకరించారు. పట్టణంలో పాల వెంకాయమ్మ బజారులో జరిగిన కార్యక్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పట్టణ కార్యదర్శి గద్దె ఉమశ్రీ మాట్లాడుతూ అదాని స్మార్ట్ మీటర్లు బిగిస్తే కరెంటు బిల్లులు విపరీతంగా పెరుగుతాయన్నారు. విద్యుత్ కావాలన్నా ముందుగా రీఛార్జి చేయించుకోవాలని, బ్యాలెన్స్ అయిపోతే కరెంట్ సరఫరా ఆగిపోతుందని, మళ్లీ కరెంట్ రావాలంటే రీఛార్జి చేయించుకోవాలని వివరించారు. విద్యుత్‌ను వినియోగించే సమయం ఆధారంగా రేట్లు ఉంటాయని, ఉదయం ఒక రేటు మధ్యాహ్నం ఒక రేటు సాయంత్రం మరొక్క రేటు వసూలు చేస్తారని చెప్పారు. ఇంత ప్రమాదకరమైన ఈ స్మార్ట్ మీటర్లను బిగించటానికి అదాని కంపెనీ సిబ్బంది ఏ ఇంటికి వచ్చినా ఆ ప్రాంతం వారంతా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు జె.రాజకుమార్, షేక్ మస్తాన్‌వలి, హనుమంతరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ప్రజాసంఘా ఆధ్వర్యంలో స్థానిక శారద స్కూల్ వద్ద నుంచి ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. స్మార్ట్ మీటర్ల ప్రమాదాన్ని వివరిస్తూ ప్రజల నుండి సంతకాలు సేకరించారు. విద్యుత్ వినియోగదారుల ఐక్యవేదిక కన్వీనర్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా 3వ తేదీన పండరీపురంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో సదస్సు ఉంటుందని, 5న విద్యుత్ కార్యాలయం, సచివాలయాల వద్ద ధర్నాలు చేస్తామని, వీటిల్లో ప్రజలంతా పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఎస్.కె అల్లా బక్షులు, ఎస్.బాబు, ఎస్.లూథర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని గాంధీ నగర్‌లో సిపిఎం శ్రేణులు ఇంటింటికి తిరిగి సంతకాల సేకరణ చేపట్టారు. నాయకులు బి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. స్మార్ట్ మీటర్ ఖరీరు రూ.10-17 వేలను కూడా ప్రజల నుండే వసూలు చేస్తారని చెప్పారు. ఇప్పటికే విద్యుత్ భారాలతో జనం సతమతం అవుతున్నారని, మళ్లీ స్మార్ట్ మీటర్ల రూపంలో మరిన్ని భారాలకు ప్రభుత్వాలు పూనుకున్నామని విమర్శించారు. వీటికి వ్యతిరేకంగా 5న జరిగే ధరాల్లో ప్రజల పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టి.శ్రీనివాసరావు, షేక్ బాబు, సిహెచ్.ముక్కంటి పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆంధ్ర మాల్యాద్రి, మాట్లాడుతున్న సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు, కొల్లిపరలో గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న ములకా శివసాంబిరెడ్డి

స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్త ఉద్యమం

ప్రజాశక్తి- తాడేపల్లి

ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ మీటర్ల వ్యతిరేక ఉద్యమం నిర్వహిస్తామని కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి చెప్పారు. బుధవారం తాడేపల్లి ప్రజాసంఘాల కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆగస్టు 5వ తేదీ అన్ని మండల కార్యాలయాల వద్ద స్మార్ట్ మీటర్లు వద్దని ఆందోళన నిర్వహిస్తామని చెప్పారు. ప్రజల అనుమతి లేకుండా స్మార్ట్ మీటర్లు బిగించొద్దని ఒకపక్క మంత్రి చెబుతున్న, ఆదానీ మనుషులు, విద్యుత్ శాఖ ఎలక్ట్రికల్ అధికారులు దొంగ చాటుగా బిగిస్తున్నారని మండిపడ్డారు. ఇష్టం లేకుండా బిగిస్తే ప్రజలు మీటర్లు పగలగొట్టాలని పిలుపునిచ్చారు. విజయవాడలోని గుణదల ఎలక్ట్రికల్ ఏఈ ఈ విషయంలో అత్యుత్సాహం చూపుతున్నారని ఎద్దేవా చేశారు. గతంలో మంత్రి నారా లోకేష్ మీటర్లు పగలగొట్టండని ఇచ్చిన పిలుపును, నేడు ఆయనే మాట తప్పి ఉల్లంఘిస్తున్నారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలం దాటినా ఇంతవరకు ఒక్క సమావేశం ఏర్పాటు చేయలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రం మంత్రి ఓ దళిత బిడ్డ అయి ఉండి ఎంతవరకు సమావేశాల నిర్వహణకు చొరవ తీసుకోలేదని విమర్శించారు. సమావేశంలో కెవిపిఎస్ నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు, జొన్నకూటి నవీన్ ప్రకాష్, వై.బర్నబాస్, ఎన్.దుర్గారావు పాల్గొన్నారు.

10వ కెవిపిఎస్ జిల్లా మహాసభ

ఆగస్టు 10వ తేదీ మంగళగిరిలోని ప్రజా సంఘాల కార్యాలయంలో కేవీపీఎస్ జిల్లా మహాసభ నిర్వహిస్తున్నట్లు ఆండ్ర మాల్యాద్రి తెలిపారు. గతంలో ప్రకటించినట్లు మూడో తేదీ కాకుండా పదో తేదీకి మార్చినట్లు చెప్పారు. మార్పును గమనించి కార్యకర్తలు మహాసభను జయప్రదం చేయాలని కోరారు.

స్మార్ట్ మీటర్లను వెంటనే నిలిపివేయాలి...

ప్రజాశక్తి - మంగళగిరి

విద్యుత్ స్మార్ట్ మీటర్ల లను వెంటనే ప్రభుత్వం నిలిపివేయాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు అన్నారు. బుధవారం సాయంత్రం మంగళగిరి సిపిఎం కార్యాలయంలో సిపిఎం పట్టణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం గుంటూరు జిల్లా నాయకులు ఎస్.ఎస్. చెంగయ్య అధ్యక్ష వహించారు. రామారావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ స్మార్ట్ మీటర్లు బిగిస్తే జరిగే నష్టాలను విద్యుత్ వినియోగదారులకు అర్థమయ్యేలా వివరించాలని కోరారు. మంగళగిరిలో ఎన్నో సంవత్సరాలుగా పేదలు ఇళ్ల వేసుకొని నివసిస్తున్న వారికి పట్టాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేవాదాయ భూముల్లోనూ, వివిధ రకాల భూముల్లో ఇల్లు వేసుకుని ఉంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని అన్నారు. నియోజవర్గంలో 22,000 మందికి ఇవ్వాల్సిందేనని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వి.వి.జవహర్‌లాల్, సిపిఎం సీనియర్ నాయకులు జె.వి.రాఘవులు, పిజబాలకఅష్ణ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాలాజీ, వై.కమలాకర్, పట్టణ కమిటీ సభ్యులు ఎం.చలపతిరావు, కె.శ్రీనివాసరావు, ఎస్.గణేష్, జె.బ్రాహ్మణి, పి.రామచంద్ర రావు పాల్గొన్నారు.

పొనుగుపాడులో కరపత్రాల పంపిణీ..

ప్రజాశక్తి - ఫిరంగిపురం

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని పొనుగుపాడు గ్రామంలో ప్రజాసంఘాల నాయకులు బుధవారం కరపత్రాలు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు మాట్లాడుతూ ఇప్పటికే ప్రజానీకం భారీ స్థాయిలో విద్యుత్ భారాలను మోస్తున్నారన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమినేతలు ప్రతిపక్షంలో ఉండగా నాటి ప్రభుత్వం మోపిన విద్యుత్ బారాలను వ్యతిరేకించారు వ్యవసాయ మోటార్లకు నాటి ప్రభుత్వం ఆదోని స్మార్ట్ మీటర్ల బిగించే ప్రయత్నం చేయగా స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని పిలిపించారు. రాష్ట్ర ప్రజానీకానికి ఉరితాళ్లుగా మారే స్మార్ట్ మీటర్ల బిగింపుకు విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ప్రజా సంఘాలు పౌర సంఘాల ఆధ్వర్యంలో 5వ తేదీన విద్యుత్ కార్యాలయాల వద్ద జరిగే ధర్నాలలో ప్రజలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి నిరసన తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, రైతు సంఘ నాయకులు కె.శ్రీనివాస్, జి.వెంకటేశ్వరరావు, భవనిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఎస్‌కె. ఖాజా, మస్తాన్‌వలి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కె.కోటేశ్వరరావు, కౌలు రైతు సంఘం నాయకులు వై.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కొల్లిపర

స్మార్ట్ మీటర్ల బిగింపును తక్షణమే నిలుపుదల చేయాలని ఇప్పటికే బిగించిన స్మార్ట్ మీటర్లు వెంటనే తొలగించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కొల్లిపర మండలం వల్లభాపురం పేరంటాలమ్మ గుడి వద్ద రైతులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్ వినియోగదారుల నుండి సంతకాలు సేకరించి ఆగస్టు 5, 6, 7 తేదీల్లో గ్రామ సచివాలయాల్లో అధికారులకు సిపిఎం ఆధ్వర్యంలోవినతి పత్రాలు అందించే కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డి లక్ష్మారెడ్డి, మాధవ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, పిచ్చిరెడ్డి, శివారెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

సంతకాల సేకరణ

ప్రజాశక్తి - తాడేపల్లి

కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన స్మార్ట్ మీటర్లు మాకొద్దు బాబు అంటూ ప్రజలు వాపోతున్నారు. బుధవారం తాడేపల్లి పట్టణంలోని రామయ్య కాలనీలో సిపిఎం కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ప్రజల చేత సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ముద్రించిన కరపత్రాన్ని ఇంటింటికి పంపిణీ చేశారు. సిఐటియు నాయకులు వేముల దుర్గారావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రజలకు గుదిబండ లాగా మారే ప్రమాదం ఉన్నందున స్మార్ట్ మీటర్లను ఇండ్లకు బిగించకుండా వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వి.రమణ, వేణు, శ్రావణి, సాయికుమార్, జానీ, లలిత, ఎం.మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మైకు ప్రచారం..

ప్రజాశక్తి - పెదనందిపాడు

స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియ నిలిపివేయాలని, అదనపు విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గించాలని కోరుతూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని నాగులపాడు, పెదనందిపాడు, పుసులూరు, పమిడివారిపాలెం, కాట్రపాడు, గోగులమూడి, రావిపాడు, గొరుజవోలు వారిగుంటపాలెం, అబ్బినేనిగుంట పాలెం, వరగాని, పాలపర్రు, అన్నారం, రాజుపాలెం, ఉప్పలపాడు, కాకుమాను మండలంలోని కొమ్మూరు, కాకుమాను, కొండపాటూరు, బికే పాలెం, గ్రామాలలో ఆటో మైకు ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంచుతూ ప్రజల వద్ద సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడారు. ఆగస్టు 5వ తేదీన పెదనందిపాడు విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నామని, కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు, సభ్యులు దేవరకొండ శ్రీనివాసరావు, నల్లమోతు రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -మేడికొండూరు

స్మార్ట్ మీటర్లను బిగించడాన్ని వ్యతిరేకించాలని మేడికొండూరులో బుధవారం సిపిఎం మండల కార్యదర్శి బి.రామకృష్ణ ఇంటింటికి కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ స్మార్ట్ మీటర్లతో ప్రజలు అణువణున దోపిడీకి గురవుతారని తెలిపారు. స్మార్ట్ మీటర్ల వ్యవస్థను ప్రజలందరూ వ్యతిరేకించాలని అన్నారు. స్మార్ట్ మీటర్లను నిలువరించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టాలని అన్నారు విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించకుండా ప్రజలు ఉద్యమంలోకి వచ్చి సంతకాలు సేకరించి, మేడికొండూరు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద అధికారులకు ప్రజా వ్యతిరేక నిరసన తెలపాలని పిలుపునిచ్చారు.

తాడేపల్లి రామయ్య కాలనీతో సంతకాలు సేకరిస్తున్న నాయకులు, పెదనందిపాడులో ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు, మేడికొండూరులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం నాయకులు

జాతీయ రహదారుల వెంట వ్యర్థాల దహనాన్ని నివారించాలి

ప్రజాశక్తి - గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని జాతీయ రహదారుల వెంబడి వ్యర్థాలను దహనం చేయడంతో వాహనదారులకు, పర్యావరణానికి సమస్యగా మారుతుందని, స్థానిక పంచాయితీల అధికారులు, జిఎంసి ప్రజారోగ్య అధికారులు సమన్వయంతో అటువంటి కార్యకలాపాలను అడ్డుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు కోరారు. బుధవారం కమిషనర్ అంకిరెడ్డిపాలెం, నల్లపాడు, వెంగళాయపాలెం టిడ్కో గృహ సముదాయాలను పరిశీలించి సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వ్యర్థాలు వేసే వారిని ప్రత్యేక నిఘా పెట్టి అడ్డుకోవాల, అవసరమైతే అపరాధ రుసుం విధించాలని ఆదేశించారు. పర్యటనలో డిప్యూటీ ఎంపిడీఓ కె.శ్రీనివాసరావు, టిడ్కో ఎస్ఈ ఉమామహేశ్వర శాస్త్రి, జిఎంసి డిఈఈ వెంకటరమణ, టిడ్కో డిఈఈ సేతుబాబు, టిడ్కో కోఆర్డినేటర్ సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు

అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్

రాజధాని రైతులకు కౌలు చెల్లించండి

ప్రజాశక్తి -తుళ్లూరు

రాజధాని రైతుల్లో కొంతమందికి కౌలు సొమ్ము జమ కాలేదని, వారికి తక్షణమే కౌలు చెల్లించాలని సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి కోరారు. ఈ మేరకు బుధవారం తుళ్లూరులో ప్రకటన విడుదల చేశారు. సిఆర్‌డిఎ అధికారులు రకరకాల సాకులు చెబుతూ 11,868 మందికి వార్షిక కౌలు చెల్లించకపోవడం సరైంది కాదని అన్నారు. బ్యాంకు వివరాలు సరిగా లేవని, విచారణల పేరుతో కౌలు చెల్లించకుండా కాలయాపన చేయడం ఏమిటని రవి ప్రశ్నించారు. రాజధాని రైతులకు కౌలు చెల్లించకుండా గత ప్రభుత్వం సిఐడి కేసుల పేరుతో కాలయాపన చేయటమే కాకుండా, రైతులను తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు. కూటమి ప్రభుత్వం రకరకాల వంకలు చెబుతూ రైతులకు కౌలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేయడం తగదన్నారు. ప్రభుత్వం, సిఆర్‌డిఎ అధికారుల నిర్ణయంతో కౌలు అకౌంట్లో జమ కాని రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. వెంటనే రైతుల అకౌంట్లో కౌలు జమ చేయాలని రవి కోరారు.

ఎన్‌టిఆర్ స్టేడియం ఎన్నికలకు నామినేష్ల స్వీకరణ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం, స్విమ్మింగ్ పూల్ సొసైటీ పాలకవర్గ ఎన్నికలకు బుధవారం నామినేషన్ల స్వీకరణ ప్రారంభం అయ్యింది. మొదటి రోజు ఐదు నామినేషన్లు వచ్చినట్లు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్, ఎన్నికల నిర్వహణ అధికారి డి. శ్రీనివాసరావు తెలిపారు. వాటిలో వైస్ ప్రెసిడెంట్‌కి 1, జాయింట్ సెక్రటరీకి 2 , ఎక్జిక్యూటివ్‌బాడి మెంబర్లకు 2 నామినేషన్లు వచ్చాయన్నారు. ఆగస్టు 1 వరకూ నామినేషన్ల స్వీకరణ జరుగుతుంది.

మాట్లాడుతున్న రమణ

అంగన్వాడీలకు జీతాలు పెంచాలి

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి తగిన శ్రద్ధ చూపట్లేదని ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షులు జి.రమణ అన్నారు. బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అంగన్‌వాడీల సమావేశంలో రమణ పాల్గొని మాట్లాడారు. 42 రోజుల సమ్మె సందర్భంగా 2024 జులైలో జీతాలు పెంచుతామని ప్రభుత్వం రాతపూర్వక ఒప్పందం చేసుకుందన్నారు. ఆ గడువు దాటి ఏడాది పూర్తి అయినా వేతనాల పెంపు హామీ నెరవేరలేదన్నారు. సెల్‌ఫోన్లపైనే ఎక్కువ పని చేయాల్సి ఉంటుందని, కానీ ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లు 90 శాతంపైగా పనిచేయట్లేదన్నారు. అనేక ప్రాంతాల్లో నెట్‌వర్క్ సరిగా ఉండట్లేదన్నారు. దీంతో ఆగస్టు 4న అంగన్‌వాడీలు అందరూ తమ ఫోన్లను సిడిపిఒలకు తిరిగి ఇవ్వాలని యూనియన్ రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని చెప్పారు. అంగన్‌వాడీలకు గ్రాట్యుటీ జిఒ ఇస్తున్నామని ముఖ్యమంత్రి ఆర్భాటపు ప్రకటన కూడా ఇంత వరకూ అమలు కాలేదన్నారు. చాలీ చాలని జీతాలతో పని చేస్తున్న అంగన్‌వాడీలకు తల్లికి వందనం, సామాజిక పింఛన్లు కూడా వర్తింప చేయట్లేదన్నారు. స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలని కోరారు. అంగన్‌వాడీలు అందరూ స్మార్ట్ మీటర్ల వల్ల కలిగే నష్టాన్ని గుర్తించి, తిరస్కరించాలని కోరారు. సమావేశంలో అంగన్వాడీ యూనియన్ సెక్టర్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షురాలుగా మేరీ గోల్డ్, కార్యదర్శిగా చిన్న వెంకాయమ్మ, కమిటీ సభ్యులుగా మస్తానీ, రాజకుమారి, బి.నవ రత్నాలను ఎన్నుకున్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

గుడిపూడి సొసైటి చైర్మన్‌గా గద్దె అప్పారావు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

గ్రామీణ అభివృద్ధిలో కోపరేటివ్ సొసైటీల పాత్ర కీలకమని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి మండలం గుడిపూడి గ్రామంలో గుడిపూడి పిఏసిఎస్ చైర్మన్‌గా గద్దెఅప్పారావు, సభ్యులుగా శ్రీపురం మరియదాసు గుంటుపల్లి బొల్లయ్య ప్రమాణ స్వీకారం చేశారు. బుధవారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరై వీరితో ప్రమాణం చేయించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా నియమితులైన సొసైటీ ప్రతినిధులు సొసైటీ సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. సొసైటీలో రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ళ అమరేశ్వరరావు, యార్డు చైర్మన్ కోమటినేని శోభారాణి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు యర్రా వెంకటేశ్వరరావు లగడపాటి గజానన, కొనంకంచి పుల్లారావు, గద్దె అచ్యుతరావు, మేడూరి రవీంద్రబాబు మందడపు సాంబశివరావు పాల్గొన్నారు.

అడ్మిషన్లకై ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు ఎన్రోల్మెంట్ డ్రైవ్‌లో భాగంగా చిలకలూరిపేట పట్టణంలోని 34 వార్డు పోలిరెడ్డి పాలెం ఆవాస ప్రాంతమైన పెదకొండ్రుపాడు రహదారి పక్కన ఇళ్లలో ఉన్న విద్యార్థులతో ఇంటింటి ప్రచారం నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు జె.హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందించే సౌకర్యాలు గురించి విద్యార్థులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. నాణ్యమైన ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన, విద్యార్థుల సంఖ్యను బట్టి స్మార్ట్ టీవీల ద్వారా డిజిటల్ పాఠ్యాంశాలను బోధిస్తామని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ట్రావెలింగ్ అలవెన్స్ కూడా ఇస్తామనీ, పిల్లలను తమ పాఠశాలలో చేర్పించాలని కోరినట్లు తెలిపారు.

మలేరియా, డెంగీపై అవగాహన

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని కొప్పునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ.వి.నాగమణి అన్నారు. డెంగ్యూ మాసోత్సవాలలో భాగంగా బుధవారం పాఠశాల విద్యార్థులకు కొప్పునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్వైజర్ సుబ్బాచారితో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రస్తుతం డెంగ్యూ, మలేరియాజ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. టైర్లు, కొబ్బరి చిప్పలు, పగిలిన కుండలు, మీ ఇంటి పరిసరాలలో లేకుండా చూసుకోవాలన్నారు. మలేరియా డిపార్టుమెంట్ ఆరోగ్య అధికారి డి.శ్రీనివాసరావు, ఏఎన్ఎం కుమారిభాయి, ఆశావర్కర్లు శిలువకుమారి, స్వర్ణలత, ఉపాధ్యాయులు అప్పారావు, శ్రీనివాసరావు, పెదయాసపు, రామమోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.

కుంకలగుంటలో కార్డెన్ సెర్చ్

ప్రజాశక్తి - నకరికల్లు

మండలంలోని అత్యంత సమస్యాత్మక గ్రామమైన కుంకుంకలగుంటలో సత్తెనపల్లి డిఎస్పి హనుమంతరావు ఆధ్వర్యంలో బుధవారం ఉదయం పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలో అనుమతి పత్రాలు లేని 36 ద్విచక్ర వాహనాలను కొన్ని మారణాయుధాలను స్వాధీనం చేసుకున్నారు. డిఎస్పి హనుమంతరావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామాలలో అలజడులు సృష్టించే వారిపై, అసాంఘిక కార్య క్రమాలకు పాల్పడే వారిపై కఠినమైన చర్యలు తీసు కుంటా మని హెచ్చరించారు. కార్యక్రమంలో అమరావతి సీఐ అచ్చయ్య, క్రోసూరు సిఐ సురేష్, సత్తెనపల్లి రూరల్ సీఐ పీ కిరణ్, ముప్పాళ్ళ ఎస్ఐ సోమేశ్వరావు, బెల్లంకొండ ఎస్సై. ప్రవీణ్, రాజుపాలెం ఎస్సై వేణుగోపాల్, నకరికల్లు ఎస్ఐ సురేష్ సిబ్బంది పాల్గొన్నారు.

పేరులోనే బంగారం..జీవితాల్లో తప్పని కష్టాలు..

బంగారు కుటుంబాల ఎంపికలో తప్పులు ..

కనిపించని కనీస వేతనం చట్టం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పట్టణంలో బంగారు కుటుంబాలను గుర్తించటంలో తీవ్ర లోపాలున్నాయి. పట్టణంలో అన్ని కాలనీలు కలుపుకుని మొత్తం 70వేల కుటుంబాలున్నాయి. 1.40 లక్ష జనాభా వున్నారు. ఒక్క ఈస్టు పల్లెలో 205 బంగారు కుటుంబాలు, 564 మంది కుటుంబ సభ్యులుగా గుర్తించారు. కోమరవల్లిపాడులో 276 బంగారు కుటుంబాలుగా, 754 కుటుంబ సభ్యులున్నట్లు గుర్తించారు. ఇందులో తప్పులున్నాయి. ఇందులో పెదలున్నారు. కాబట్టి తప్పులున్నాయి. అదే మాదిరి అన్ని వార్డుల్లో నెలకొంది. పట్టణం మొత్తం 5901 బంగారు కుటుంబాలుగా, 16,186 కుటుంబ సభ్యులుగా గుర్తించారు. అదే మాధిరి నియోజకవర్గ స్థాయిలో 12,745 కుటుంబాలుగా గుర్తించారు. రోజువారీ కూలికి వెళ్తున్న కార్డులు కలిగిన భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలు, తోపుడు బండ్ల వారు, మెకానికలు ఉన్నారు. వారిని ఆయా వార్డులో కొంత మందిని మరిచారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం తప్పులున్నాయి. పట్టణంలో ఓటు హక్కు కలిగి నివాసాలు లేక రోడ్ల పక్క నివాసాలు ఉంటున్న కల్యాణ మండపాలలో విస్తరాకులు తీసేవారు. ఎసీ, ఎస్టీలలో ఇంకా ఆర్థిక స్వావలంబనలేని వారు, ధనికులు ఇంట్లో పాచి పనులకు వెళ్లే వారు పట్టణంలో అన్ని వార్డులో వున్నారు. వారిని గుర్తించ కుండా ఏదో వారికి తోచినట్లు వీరే బంగారు కుటుంబాలు అనటంలోనే అత్యంత లోపాలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన “మార్గదర్శి - బంగారు కుటుంబం” కార్యక్రమం, పి-4 (పబ్లిక్-ప్రైవేట్- పీపుల్-పొలిటికల్ పార్టన ర్షిప్)లక్ష్యంలో భాగంగా నిరుపేద కుటుంబాలను గుర్తించి, వారిని ఆర్థికంగా చేయూతనివ్వాలని ప్రచారం పొందింది. ఈ పథకం ఆచరణ, సాధ్యత దాని వాస్తవికతపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నిరుపేదలను “బంగారు కుటుంబాలు” అని సంబోధించడం, ధన వంతులు, ప్రభుత్వాధికారులు నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకుని వారిని ఆదుకుంటారని చెప్పడం ఆచరణలో సాధ్యపడుతుందా. ఈ అంశాలు సమాజంలోని ఆర్థిక అసమానతలు వాస్తవిక ఆచరలో లోపాలను ఎత్తి చూపుతున్నాయి. పేదరికం, ఆర్థిక అసమానతలు.... గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడి ఉన్నాయి. బంగారు కుటుంబం అనే పేరు నిరుపేద కుటుంబాలకు ఇవ్వడ హాస్యాస్పదంగా ఉంది. ఈ కుటుంబాలు జీవనాధారం కోసం రోజు వారీగా కష్టపడుతు న్నాయి. ఆర్థిక అసమానతల నేపథ్యంలో ధనవంతులు స్వచ్ఛందంగా నిరుపేద కుటుబాలని దత్తత తీసుకుని కోట్లు ఖర్చు చేస్తారనేది సాధ్యం అవుతుందా? పారిశ్రామికవేత్తలు ప్రభుత్వం నుంచి రావలసిన సబ్సిడిలు రాకమిల్లులు మూత వేస్తున్నారు. నియోజకవర్గ స్థాయిలో ఆరు, ఏడు ఏళ్లుగా అన్నిరకాల మిల్లుల్లో 50 ఉండి 40 వేల మంది కార్మికులు పని చేసే వారు. ప్రస్తుతం ఎనిమిది మిల్లుల్లో 5 వేల మంది మాత్రమే పనిచేస్తున్నారు. యజమానులు ఇట్టి పరిస్థితుల్లో బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవటానికి ముందుకు వస్తారన్నది అనుమానమే. విద్య, ఆరోగ్యం, ఉపాధి, గృహ అవసరాలను పూర్తిగా భరించడానికి సగటున ఏటా రూ.50 వేలు నుంచి లక్ష ఖర్చువుతాయి. ఇది పట్టణ స్థాయిలో వేలకోట్ల ఖర్చును సూచిస్తుంది. ఇది ప్రభుత్వ బడ్జెట్ లేదా స్వచ్ఛంద దాతల సామర్థ్యానికి మించిది. ప్రభుత్వం నేరుగా పెట్టుబడులు పెట్టడం, నిర్మాణాత్మక సంస్కరణలు చేపట్టడం అవసరం. ధనవంతులు, ఉద్యోగులు కోట్లు ఖర్చుపెట్టి నిరుపేదలను కోటీశ్వర్లును చేయడం ఊహాగానే మిగులుతోంది. ప్రభుత్వం కార్మికులకు న్యాయమైన వేతనాలు అందేలా కనీస వేతన చట్టాలను కఠినంగా అమలు చేయడం, నిరుపేద కుటుబాల పిల్లలకి నాణ్యమైన విద్యను ఉచితంగా నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను అందించడం, గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను మెరుగుపరచట చిన్నతరహా పరిశ్రమలు స్వయం ఉపాధి కార్యక్రమాలను ప్రోత్సహించడం వంటి పనులు చేయవచ్చు.

అటవీ జంతువులను కాపాడుకోవడం అందరి బాధ్యత

కలెక్టర్ పి. అరుణ్ బాబు

పోస్టరు విడుదల చేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వన్య ప్రాణులు మానవ హితులని, వాటిని సరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పేర్కొన్నారు. సహజంగా పాములు, పులుల వంటి జీవరాశులు అంటే ప్రజల్లో భయం ఉంటుందని, భయంతో వాటిని వేటాడటం, చంపడం జరుగుతుం దన్నారు. అయితే వాస్తవానికి వన్యప్రాణులు కేవలం భయంతో మాత్రమే మనుషుల మీద దాడి చేస్తాయన్నారు. పర్యావరణంలో వివిధ రకాల ఆహార చక్రాలలో వన్యప్రాణులు భాగస్వాములై పర్యావరణానికి, మానవాళికి మంచి చేస్తాయని చెప్పారు. విషసర్పాలు సైతం ఎలుకలు, ఇతర కీటకాల వృద్ధిని నివారించి రైతులకు మెరుగైన పంట దిగుబడి రావడంలో సహకరిస్తాయని తెలిపారు. రైతులు ప్రమాదకర సర్పాలు, విషం లేని సర్పాల గురించి అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రపంచ పాముల దినోత్సవం(జులై 16), అంతర్జాతీయ పులుల దినోత్సవం (జులై 29) నేపథ్యంలో బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని జాషువా సమావేశ మందిరంలో వన్యమగ సంరక్షణ వర్క్‌షాప్ నిర్వహించారు. వర్క్‌షాపులో ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు, ఎస్పీ శ్రీనివాస రావు, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, జిల్లా అటవీ అధికారి కష్ణప్రియ తదితరులు పాల్గొన్నారు. వర్క్ షాప్‌లో నిజమైన సర్పాలతో ఏర్పాటు చేసిన లైవ్ షో వీక్షకులను ఆకట్టుకుంది. విషసర్పాలు, విషం లేని సర్పాల గురించి వర్క్‌షాప్ నిర్వా హకులు అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే చదలవాడ వర్క్ షాప్ నిర్వహించిన అటవీ శాఖ అధికారులను అభినందించారు. పాము కాటుకు విరుగుడు మందు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచామన్నారు. జీవ వైవిధ్యాన్ని కాపాడటంలో పులి అవశ్యకత గురించి తెలియజేస్తూ ‘ పులిని ఎందుకు సంరక్షించాలి?’ అనే పోస్టర్‌ను విడుదల చేశారు.

హైకోర్టు తీర్పు జగన్, వైసీపీకి చెంపపెట్టు : చీఫ్ విప్ జీవీ

ప్రజాశక్తి - వినుకొండ

పరిశ్రమలకు రాయితీలపై వైసీపీ విమర్శలకు హైకోర్టు తీర్పు చెంపపెట్టు అని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే ఏకైక లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని తెలిపారు. ఇకనైనా జగన్ అండ్ కో బుద్ధి తెచ్చుకోవాలని, అడ్డగోలు విమర్శలు, అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. ఈపూరు మండలం కొచ్చెర్ల, ఉప్పరపాలెంలో జరిగిన సుపరిపాలనలో తొలిఅడుగు- ఇంటింటికీ తెలుగుదేశం ప్రచారంలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఆయన ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు అందిన సంక్షేమ పథకాలు, అందాల్సిన పథకాలను వివరించారు. వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేలా చర్యలు చేపట్టా రు. అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ హామీల అమలుపై వైసీపీ చౌకబారు విమర్శలు చేస్తుందని, ప్రజలకు ఏం అవసరమో దానికనుగుణంగానే ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని, వైసీపీతో చెప్పించుకోవాల్సిన పరిస్థితిలో ఎన్డీఏ ప్రభుత్వం లేదన్నారు. చేసిన పాపాలకు జగన్ జైలుకు వెళ్లడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ఆగస్టు 2న రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు జమ చేయనున్నామని తెలిపారు. తొలి విడతగా రాష్ట్ర ప్రభు త్వం రూ.2,325 కోట్లు, కేంద్రం పీఎం కిసాన్ కింద రూ.831.60 కోట్లు అందించనుందని చెప్పారు.

ఎస్సీ, ఎస్టీలతోనే రాజకీయ ఎదుగుదల

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఆర్యవైశ్యులు వ్యాపారంతో పాటు రాజకీయంగా కూడా బలోపేతం కావాలంటే ఎస్సీ, ఎస్టీ వర్గాలను కలుపుకొని ప్రయాణం చేయాలని లోక్ జనశక్తిపార్టీ రాష్ట్ర అధ్యక్షులు చందోలు సత్యనారాయణ పిలుపునిచ్చారు. విజయవాడ నుంచి పిడుగురాళ్ల వెళ్తూ మార్గం మధ్యలో బుధవారం సత్తెనపల్లిలో కాసేపు ఆగిన ఆయన ఆర్యవైశ్యలతో నాయకులతో మాట్లాడారు. అగ్రవర్ణాల పార్టీలలో వైశ్యులు పని చేయటం వృధా ప్రయాసనీ రాజకీయంగా ఎదగాలంటే అణగారిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీలతో కలిసి వెళ్లాలని సూచించారు. ప్రస్తుతం అధికార, ప్రతిపక్ష పార్టీలకు ఆయా వర్గాలే అండగా ఉన్నాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ తీసుకురావటానికి ప్రధాన పాత్ర పోషించింది రామ్ విలాస్ పాశ్వన్ అని చెప్పారు. తొలుత రాష్ట్ర అధ్యక్షులు చందోలు సత్యనారాయణ వాసవి అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ విజయ్‌కుమార్, నాయకులు మహంకాళి వెంకటరావు, కారుమంచి గంగరాజు, ఆర్యవైశ్య నాయకులు మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం అధ్యక్షులు బచ్చు వెంకటేశ్వర్లు (కొండలు), దివ్వెల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చందోలు సత్యనారాయణ

సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరం

మునిసిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్

ప్రజాశక్తి - వినుకొండ

ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలనీ, తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్‌కి సమా ధానం ఇవ్వవద్దని వినుకొండ మున్సిపల్ కమిషనర్ ఎం. సుభాష్ చంద్రబోస్ అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాలులో భారతీయ రిజర్వు బ్యాంక్ వారి సౌజన్యంతో ల్యాంప్ సంస్థ ఆధ్వర్యంలో డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్‌పై ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కమిషనర్ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ సమాజంలో ఆర్థికనేరాలు చేసేవారితో పాటుగా మోసపోయే వాళ్ళు కూడా ఎక్కువయ్యారని, కాబట్టి సోషల్ మీడియాలో వచ్చే ప్రతి విషయాన్ని నమ్మకూడదని, ప్రైవేట్ వ్యక్తులను నమ్మి మోసపోకూడదని అన్నారు. వర్క్‌షాప్‌కి అధ్యక్షత వహించిన ల్యాంప్ సంస్థ డైరెక్టర్ కొండపల్లి సాల్మన్ పాల్ మాట్లాడుతూ సిబిల్ స్కోర్‌తో ఆర్థిక క్రమశిక్షణ కలిగిన వారు వ్యాపారరంగంలో అభివృద్ధి చెందుతారని అన్నారు. స్థానిక వినుకొండ బ్రాంచ్ కెనరా బ్యాంక్ మేనేజర్ తేజ, స్థానిక బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ కౌశిక్, మెప్మాసిటీమిషన్ మేనేజర్ ఉమర్‌వలి, ఔత్సాహిక పారిశ్రామిక వేత్త విప్పర్ల విజయభాస్కర్, ల్యాంప్ సంస్థ రిసోర్స్ పర్సన్లు మాట్లాడారు. మున్సిపల్ మేనేజర్ వెంకటరావు, మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్లు కష్ణారెడ్డి, ప్రశాంతి, శ్రావణకుమారి, మెప్మా రిసోర్స్ పర్సన్లు ఝాన్సీరాణి, ఉషారాణి పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలం కట్టమూరు గ్రామంలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం అధ్యక్షులు మందడి శ్రీహరి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. బుధవారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ నాట్స్ చైర్మన్ ప్రశాంత్‌తో కలిసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య శిబిరం ఏర్పాటు చేయటం అభినందనీయమని ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. శిబిరానికి ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. టిడిపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతులను మోసగిస్తే ఉద్యమిస్తాం

ప్రజాశక్తి - మాచర్ల

ఎరువులు పురుగుమందుల అమ్మకాల విషయంలో డీలర్లు అవకతవకలకు పాల్పడి రైతులను మోసగించి, నష్టం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని రైతుల పక్షాన సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని ఆ పార్టీ ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సర్టిఫైడ్ ఎరువులు పురుగు మందులను మాత్రమే అమ్మకాలు జరపాల్సిన డీలర్లు, నిబంధనలను అతిక్రమించి నాసిరకమైన ఎరువులను రైతులకు కట్టబెడుతున్నట్లు రైతుల నుండి ఫిర్యాదులందుతున్నట్లు తెలిపారు.

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
గురువారం 31 జులై 2025

ముమ్మరంగా ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన సర్వే

ప్రజాశక్తి - దుగ్గిరాల

మాట్లాడుతున్న డాక్టర్ షేక్ అబ్దుల్ ఇజాస్ రెహమాన్

ఆర్థికంగా వెనుకబడిన పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన వారి ఆరోగ్య భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన పథకం సర్వే ముమ్మరంగా జరుగుతుందని దుగ్గిరాల పీహెచ్‌సి వైద్యాధికారి షేక్ అబ్దుల్ ఇజాస్ రెహమాన్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేదరికం ఎక్కువగా ఉన్న మన దేశంలో అత్యవసర చికిత్స కోసం ఈ పథకం ఎంతో మేలు చేస్తుందన్నారు. లింగ బేధం లేకుండా వృత్తి తేడా లేకుండా అందరూ ఈ పథకానికి అర్హులన్నారు. ఈ పథకం క్రింద పీహెచ్.సి పరిధిలో 12,937 మంది ఉండగా ఇప్పటికే 85 శాతం అనగా 10955 మందికి ఈకేవైసీ చేయించినట్లు తెలిపారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి సర్వే చేస్తున్నారన్నారు. సర్వే త్వరలో పూర్తవుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డు అందజేస్తారన్నారు.

వీల్‌చైర్ అందజేస్తున్న సహిత విద్యా విభాగం సిబ్బంది

వైద్య మూల్యాంకన శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి - తెనాలిరూరల్

అఖిల భారతీయ శిక్షా సమాగం (ఎన్ఈపి) 5వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక అవసరాల బాలబాలికలకు బుధవారం వైద్య మూల్యాంకన శిబిరం నిర్వహించారు. శిబిరంలో కృత్రిమ అవయవాల తయారీ సంస్థ అలింకో వైద్య బృందం సభ్యులు పాల్గొన్నారు. మండల విద్యాశాఖ అధికారులు మేకల లక్ష్మీనారాయణ, వి.జయంతిబాబు ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించినట్లు తెనాలి ఐ.ఈ.ఆర్.పి వై రజిని తెలిపారు. అక్టోబర్ 10 వరకూ శిబిరం కొనసాగనుందని జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం నందివెలుగు గ్రామానికి చెందిన ప్రత్యేక అవసరాల బాలుడు నల్లూరి శ్రీనివాసరావుకు తెనాలి భవిత సెంటర్ తరపున వీల్ చైర్ అందజేశారు. కార్యక్రమంలో తెనాలి, దుగ్గిరాల, కొల్లిపర మండలాల ఐ.ఈ.ఆర్.పి.లు వై.రజిని, డి.సురేష్, పాపయ్య, ఎ.శారాగ్రేస్, శాంతి, సురేష్, యల్లమంద, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థికి టెక్ట్‌బుక్స్ అందజేస్తున్న జంగా సాంబశివరావు

వైద్య విద్యార్థులకు ఉచితంగా టెక్ట్ బుక్స్

ప్రజాశక్తి- తాడేపల్లి

వైద్య విద్యార్థులకు మారుతి ఫౌండేషన్ బుధవారం ఉచితంగా టెక్స్ట్ బుక్స్ పంపిణీ చేసింది. వైద్య వృత్తిలో అనేక సేవలు అందించిన డాక్టర్ డీఎస్ఎన్ శర్మ 5వ వర్ధంతి సభ మారుతి ఫౌండేషన్ చైర్మన్ జంగాల సాంబశివరావు ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంగళగిరి సిటీ న్యూస్ చీఫ్ ఎడిటర్ కొలికపూడి రూపస్, రోటరీ క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ అనిల్ చక్రవర్తి, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య పాల్గొని శర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంబీబీఎస్ రెండవ సంవత్సరం చదువుతున్న వైద్య విద్యార్థులకు మారుతి ఫౌండేషన్ చైర్మన్ జంగాల సాంబశివరావు టెక్ట్ బుక్స్ అందజేశారు.

యనమదలలో పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మండలంలోని యనమదల గ్రామంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ అధికారి సుగుణ బేగం చేపట్టారు. ఈ సందర్భంగా రైతులతో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం అధికారి కొండేపాటి చిన్ని రాజా. రైతులు పాల్గొన్నారు.

ఆప్కాస్ విధానాన్ని కొనసాగించాలి : సిఐటియు

ప్రజాశక్తి - తాడేపల్లి

మాట్లాడుతున్న బూరుగ వెంకటేశ్వర్లు

మున్సిపల్ పాశుద్ధ్య కార్మికులకు ఆప్కాస్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించాలని మున్సిపల్ వర్కర్ యూనియన్ గౌరవ అధ్యక్షులు బూరుగ వెంకటేశ్వర్లు కోరారు. ఒకవేళ ఆకాశ రద్దు చేస్తే కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. దీనికి భిన్నమైన నిర్ణయం తీసుకుంటే రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు ఉద్యమిస్తారని హెచ్చరించారు. బుధవారం తాడేపల్లిలో మున్సిపల్ పరిశుద్ధ్య కార్మికుల మత్సర పాయింట్ల వద్ద గ్రూపు సమావేశం ఏర్పాటు చేశారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నెల్లూరులో పారిశుద్ధ కార్మికుల పట్ల పోలీసులు అమానుషంగా ప్రవర్తించడం సరైనది కాదని దీన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేరీ, శీను, కామాక్షి, సుబ్బులు, నాని, సతీషు, వెంకటేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

కొసనం నాగశ్యామలరావుకు విద్యా వాచస్పతి అవార్డు

అవార్డు అందుకుంటున్న శ్యామల రావు

ప్రజాశక్తి - మంగళగిరి

ధ్యాన యోగ సాధన సామాజిక సేవ రంగాలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విశేష కృషిచేసిన డాక్టర్ కొసనం కోట నాగశ్యామలరావుకు విద్య వాచస్పతి అవార్డు ఈనెల 27వ తేదీన ఢిల్లీలోని పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ హిందీ విద్యాపీఠ్ యూనివర్సిటీ (మధుర ఉత్తర ప్రదేశ్)లో అందుకున్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగ శ్యామలరావు మాట్లాడుతూ రాణి లక్ష్మీబాయి కేంద్ర వ్యవసాయ విద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ అరవింద్ కుమార్ గోల్డ్ మెడల్‌ను, ప్రశంసా పత్రమును అందజేసినట్లు తెలిపారు. ఉచిత యోగ, ధ్యాన శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అవార్డు అందుకున్న శ్యామలరావును మంగళగిరి పట్టణంలోని ప్రముఖులు, అమరావతి దేవాంగ సంక్షేమ సంఘం ప్రతినిధులు అభినందించారు.

నెల్లూరు మున్సిపల్ కార్మికులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి

ప్రజాశక్తి- తాడేపల్లి

నిరసన తెలుపుతున్న కార్మికులు

మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఇలాకాలో మున్సిపల్ మహిళా కార్మికులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం.రవి కోరారు. బుధవారం పని విరామ సమయంలో ఉండవల్లి, పెనుమాక గ్రామాల్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. రవి మాట్లాడుతూ కార్మికులపై విచక్షణారహితంగా లాఠీచార్జి చేసి, బూటు కాళ్లతో తన్నిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత 15 రోజుల నుండి నెల్లూరు పట్టణంలో అవుట్ సోర్సింగ్ విధానానికి వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె చేపట్టి, లాఠీ చార్జి, అరెస్టులకు సైతం భయపడకుండా పోరాడి విజయం సాధించిన మున్సిపల్ కార్మికులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ నాయకులు ఆర్.వేణు, గురవయ్య, వల్లభాపురం వెంకటేశ్వరరావు, వై.సుందర రావు, కుశాలరావు, మేరీ, సుబ్బులు, స్వర్ణ కుమారి, బాబురావు, స్వరూప, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మహాసభలను జయప్రదం చేయండి : కేసన

వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీసీ సంఘ నాయకులు

ప్రజాశక్తి - మంగళగిరి

ఆగస్టు ఏడవ తేదీన గోవాలో జరిగే ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు కోరారు. బుధవారం మంగళగిరిలోని రాష్ట్ర కార్యాలయంలో "హలో బీసీ–చలో గోవా"అంటూ," బీసీ జెండా పట్టు... గోవా బాట పట్టు..." నినాదంతో పలువురు బీసీ నాయకులతో కలిసి వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేసన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడానికి, బీసీల డిమాండ్ల సాధన కోసం భవిష్యత్తు కార్యాచరణను రూపొందించడానికి ఈ మహాసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు, గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్, రాష్ట్ర నాయకులు వాకా వెంకటేశ్వరరావు,మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు ఉడతా శ్రీనివాసరావు,మంగళగిరి అధ్యక్షురాలు విజయలక్ష్మి, జిల్లా నాయకులు టి.రణ్, ధనుంజయ రావు, పవన్, సాంబశివరావు తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో బీసీ కాలనీ రోల్ మోడల్ కావాలి : మంత్రి మనోహర్

ప్రజాశక్తి - తెనాలి

పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

నియోజకవర్గంలోనే అతి పెద్ద గ్రామమైన కొలకలూరు నగర పంచాయతీ అయ్యే అవకాశం ఉందని, గ్రామంలోని బిసి కాలనీ అభివృద్ధిలో రోల్ మోడల్ కావాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. రూరల్ గ్రామం కొలకలూరు లో చేపట్టిన మెగా శానిటేషన్ డ్రైవ్‌ను బుధవారం ఆయన పరిశీలించారు. తొలుత గ్రామంలోని బిసి కాలనీ, కాజీపేట, ఎస్సీ కాలనీలో ఆయన అధికార బృందంతో కలిసి పర్యటించారు. ఈసందర్భంగా బిసి కాలనీలో, గరువు కాలనీలో, ఎస్సీ కాలనీలో సైడ్ డ్రెయిన్లు నిర్మించాలని స్థానికులు కోరారు. గ్రామ సర్పంచ్ డాక్టర్ చొప్పర ప్రీతి అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సంజన సింహ, డ్వామా పిడి శంకర్, జిల్లా పంచాయతీ అధికారి పవన్ కుమార్, తహశీల్దార్ కె.వి. గోపాలకృష్ణ, ఎంపిడిఓ అత్తోట దీప్తి, డివిజనల్ పంచాయతీ అధికారిణి స్వరూప రాణి పాల్గొన్నారు.

గిరిజనులతో మాట్లాడుతున్న సిఐ రమేష్‌బాబు, దర్శకుడు దిలీప్‌రాజా

గిరిజనులకు చేతి పంపు ఏర్పాటు

ప్రజాశక్తి–తెనాలిరూరల్

"ఫర్ ది లీస్ట్ ఆఫ్ దేమ్" స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గిరిజనులకు మంచినీటి పంపును బుధవారం ఏర్పాటు చేశారు. పరిమి రోడ్డులోని గిరిజన ప్రాంతంలో ఏర్పాటుచేసిన చేతిపంపును తెనాలి 3వ పట్టణ సి.ఐ. ఎస్ రమేష్ బాబు ప్రారంభించారని సంస్థ డైరెక్టరు అంజలి రావూరి తెలిపారు. స్థానికంగా వ్యవసాయ కూలీలు కూడా మంచినీటి సౌకార్యాన్ని వినియోగించుకునే విధంగా పంపును ఏర్పాటుచేసినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో సినీదర్శకులు దిలీప్ రాజా, అచ్చన శ్రీనివాస్ యాదవ్, స్థానికులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి ఎన్.శ్రీనివాస్ రెడ్డి

చివలూరు, సిరిపురంలో పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి - కొల్లిపర

మండలంలోని చివలురు, సిరిపురం గ్రామాల్లో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఎన్.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కౌలు రైతులందరూ తప్పనిసరిగా కౌలు రైతు కార్డ్‌లు తీసుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయంలో బీజామృతం తయారు చేయు విధానం డెమో రూపంలో చేసి రైతులకు చూపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

జడ్‌పిటిసి ఎడ్ల వెంకట్రావుకు ఘన నివాళి

ప్రజాశక్తి - దుగ్గిరాల

మాజీ జెడ్పిటిసి ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు ఎడ్ల వెంకట్రావు అంత్యక్రియలు బుధవారం ఆయన స్వగ్రామం చిలువూరులో నిర్వహించారు. పార్థివ దేహాన్ని చూసేందుకు స్థానిక ప్రజలతో పాటు వివిధ ప్రాతాల నుండి ప్రజలు, బంధువులు ప్రజాప్రతినిధులు తరలివచ్చి నివాళులర్పించారు. ఆయన మఅతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన వారిలో పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, మాజీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, కాట్రగడ్డ నారాయణ, రంగిశెట్టి జగదీష్, పెదపాలెం సర్పంచ్ పార్టీ బడ్ల కృష్ణప్రసాద్, మాజీ జడ్జీటీసీ ఏళ్ల జయలక్ష్మి, మాజీ ఎంపీపీ చల్లపల్లి భారతీదేవి, వీర్లపాలెం మాజీ సర్పంచ్ బోళ్ళ శ్రీనివాసరెడ్డి, మాజీ రేవేంద్రపాడు సర్పంచ్ కొప్పుల శ్రీనివాసరావు ఉన్నారు.

239వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశ క్తి - తాడేపల్లి

తమకు రావాల్సి బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు బుధవారం నాటికి 239 రోజులకు చేరుకున్నాయి. దీక్షలను సీఐటీయూ పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, యూనియన్ కార్యదర్శి కె.స్టీవెన్, కమిటీ సభ్యులు ఆదినారాయణ, వై.సాంబశివరావు, దామవరపు నాగేశ్వరావు, బి.సూర్యప్రకాశరావులు ప్రారంభించారు. దీక్షలలో కె.హగ్గయ్య, సిహెచ్.పిచియ్య, డి.నాగమల్లేశ్వరి, బి.భూలక్ష్మి, వేములలక్ష్మిలు కూర్చున్నారు. కార్యక్రమంలో మాల్లె శివకుమారి, వై.రమాదేవి, టి.దుర్గాభవాని, ఈ శారమ్మ, తుపాకుల నాగేశ్వరావు, వై.సుబ్బారావు, వినాగేశ్వరావు, గురవయ్య, బురగ అంకయ్య, షేక్ సుభాని, యహెూషువ, తదితరు పాల్గొన్నారు.

అనధికార లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణకు గడువు పొడిగింపు

ప్రజాశక్తి-గుంటూరు

అనధికార లే అవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ పథకం-2020ని రాష్ట్ర ప్రభుత్వం పొడిగిస్తూ 2025 జులై 26న ఉత్తర్వులు ఉత్తర్వులు విడుదల చేసిందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్తర్వుల ప్రకారం 2025 జూన్ 30వ తేదీ వరకూ వేసిన అనధికార లే అవుట్లు, ప్లాట్లను నిర్ణీత అపరాధరుసుము, 14 శాతం ఓపెన్ స్పేస్ చెల్లించి క్రమబద్ధీకరించుకునే అవకాశం కల్పించిందన్నారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. లైసెన్స్ సర్వేయర్, ఇంజినీర్లు లేదా ఆర్కిటెక్ట్ ద్వారా అనధికార లే-అవుట్లో ఉన్న స్థలం ప్లాన్లు తయారు చేసుకొని, అపరాధ రుసుములో 50శాతం (లేదా కనిష్టం రూ.10వేలు) చెల్లించి, జూలై 26 నుండి 90 రోజుల లోపు (అక్టోబర్ 24లోపు) ఆన్లైన్లో http://lrsdtcp.ap.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 45 రోజులలోపు పూర్తి రుసుం చెల్లించిన వారికి 10 శాతం, 45 నుండి 90 రోజుల్లో చెల్లిస్తే 5 శాతం రాయితీ లభిస్తుందన్నారు. గడువు అనంతరం క్రమబద్ధీకరించుకోని అనధికార లేఅవుట్లు/ప్లాట్లకు విద్యుత్ సరఫరా, నీటి సరఫరా, డ్రైనేజీ అనుమతిం చబడవన్నారు. అలాగే రిజిస్ట్రేషన్ శాఖ యొక్క నిషేధ ఆస్తి వాచ్ రిజిస్టర్లో నమోదు చేయబడతాయని, అటువంటి సైట్లలో ఏదైనా అమ్మకం/కొనుగోలు వంటి లావాదేవీలు అనుమతించబడవని స్పష్టం చేశారు. వివరాలకు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక ఏసిపి వెంకటేశ్వరరావును సంప్రదించవచ్చని తెలిపారు.

విద్యా సంస్థలతో పి-4 అవగాహన సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సమాజంలో వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న వ్యక్తులు సమాజ సేవకు ప్రతి ఒక్కరూ పునరంకితం అవ్వాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. మంగళవారం వివిధ ప్రైవేట్, కళాశాల యాజమాన్యంతో ఎమ్మెల్యే గళ్ళా మాధవి తన క్యాంపు కార్యాలయంలో పీ - 4 గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. మాధవి మాట్లాడుతూ పేదలను ఆదుకోవడంలో విద్యా సంస్థలు ముందుండాలని కోరారు. పేదరికం నిర్మూలించి, ప్రతి ఒక్కరిని ఆర్థికముగా బలోపేతం చేయాలని లక్ష్యంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే అనేక రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులతో సమావేశాలు ఏర్పాటు చేసి పీ - 4 లక్ష్యాలను వివరించామని, పాఠశాలల, కళాశాలకు వచ్చే బంగారు కుటుంబాల విద్యార్థిని, విద్యార్థులకు ఆర్థికంగా సహాయం, విద్యాపరంగా సహాయం అందించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు మాట్లాడుతూ ఎమ్మెల్యే గళ్ళా మాధవి చేసి, విజ్ఞప్తి కి తాము వివిధ రూపాల్లో బంగారు కుటుంబాలకు సహాయం అందించటానికి సిద్ధంగా ఉన్నామని, పేద విద్యార్థులకు పుస్తకాలు, ఇతర సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొంటూ, కుటుంబాలను దత్తత తీసుకుంటూ, మార్గదర్శులుగా తమ పేర్లను పీ- 4 వెబ్ సైట్ లో నమోదు చేసుకున్నారు. కార్పొరేషన్ అదనపు కమిషనర్ ఓబులేసు, యాగంటి దుర్గా రావు, అంజయ్య మరియు వివిధ పాఠశాల, కళాశాల యాజమాన్యం, వారి ప్రతినిధులు పాల్గొన్నారు.

ఏపీ మాజీ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం.గిరిజాశంకర్‌కు పిహెచ్‌డి ప్రదానం

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం రూరల్ డెవలప్మెంట్‌లో విశ్రాంత ఐఏఎస్ అధికారి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాజీ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం.గిరిజాశంకర్‌కు పిహెచ్.డి డిగ్రీని బుధవారం ప్రధానం చేసింది. ఏఎన్‌యు రూరల్ డెవలప్‌మెంట్ విభాగం ఆచార్యులు వి.దివ్యతేజోమూర్తి పర్యవేక్షణల గిరిజాశంకర్ "రోల్ ఆఫ్ నాచురల్ రిసోర్సెస్ మేనేజ్‌మెంట్ ఆన్ రూరల్ లైవ్లీహుడ్ (ఏ స్టడీ ఆఫ్ వైయస్సార్ కడప డిస్ట్రిక్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం)" అనే అంశంపై పరిశోధనలు పూర్తి చేశారని పరిశోధనా విభాగం సమన్వయకర్త డాక్టర్ పి.సుధాకర్ తెలిపారు. ఈసందర్భంగా గిరిజాశంకర్‌ను పలువురు అభినందించారు.

స్ట్రెచర్‌పైనే కీలక చికిత్సలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ప్రభుత్వ వైద్యశాల అత్యవసర విభాగంలో పెరుగుతున్న రద్దీ దృష్ట్యా రోగులకు అందించే తక్షణ చికిత్సలను ఇక మీదట స్ట్రక్చర్‌పైనే నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. అత్యవసరంగా వచ్చే పేషెంట్లకు ఇంటిబేషన్, కార్డియాక్ మసాజ్, సి పి ఆర్ మొదలకు వైద్య చికిత్సలు రోగిని వార్డులకు మార్చకుండానే లోపలికి తీసుకువచ్చిన ఇదే స్ట్రక్చర్ పైన చికిత్స చేసే వెసులుబాటు కల్పించామని సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్‌వి రమణ తెలిపారు. ఈ మేరకు బుధవారం ప్రయోగాత్మకంగా వీటిని నిర్వహించారు. అందరూ వీటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సివిల్ సర్జరీ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ బి వి రావు ఎమర్జెన్సీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రాధిక , బయో మెడికల్ ఇంజనీర్ మరియు అత్యవసర విభాగము సభ్యులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణా నివారణకు సమిష్టిగా కృషి చేయాలి

ల ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచ మానవ అక్రమ రవాణా నివారణ దినం సందర్భంగా స్థానిక సాంబశివపేటలోని ప్రభుత్వ మహిళా జూనియర్ కాలేజిలో అవగాహన కార్యక్రమం, రైల్వేస్టేషన్‌లో ప్రతిజ్ఞ, డిఆర్‌ఒ కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఒ ఎన్ఎస్‌కె ఖాజావలి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాను నివారించటానికి ప్రపంచ వ్యాప్తంగా ఐక్యరాజ్యసమితి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ ఏడాది 'మానవ అక్రమ రవాణా వ్యవస్థీకత నేరం - దోపిడీని అంతం చేయడం', నివారణ ప్రయత్నాలను బలోపేతం చేయడం, బాధితులకు మద్దతు ఇవ్వడం' అనే థీమ్‌తో నిర్వహించటం జరుగుతుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా లక్షల మంది బాల బాలికలు, మహిళలు, అణగారిన వర్గాలు అక్రమ రవాణా బారిన పడుతున్నారన్నారు. ఫలితంగా శ్రమ దోపిడికి, లైంగిక వేధింపులు, బాల్య వివాహాలకు గురవుతున్నారన్నారు. కావున ప్రతి ఒక్కరూ మానవ అక్రమ రవాణా పట్ల అప్రమత్తంగా ఉండి, నివారణకు కృషి చేయాలన్నారు. కార్యక్రమాలలో జిల్లా స్త్రీ, శిశు అభివృద్ధి, సాధికారత అధికారి పి.పి.జి.ప్రసూన జిల్లా మిషన్ కోఆర్డినేటర్ టి.శ్రీవాణి, బాల పరిరక్షణ విభాగం సిబ్బంది, చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ వారు, ప్రభుత్వ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ ఉమాదేవి, డాక్టర్ బి.అనురాధాదేవి, డి.రత్నకుమారి పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న డిఆర్‌ఒ, ఇతర అధికారులు

రైల్వే టిక్కెట్‌పై రాయితీని పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

కరోనా వల్ల ఏర్పడిన ఆర్థిక భారాన్ని పూడ్చుకోవటానికి టికెట్ రాయితీని నిలిపివేసిన కేంద్రం కోరానా పోయి ఇన్నాళ్లయినా తిరిగి పునరుద్ధరించకపోవటం బాధాకరమని, తక్షణమే పునరుద్ధరించాలని సీనియర్ సిటిజన్‌లు డిమాండ్ చేశారు. బుధవారం అరండల్‌పేటలోని అవగాహన కార్యాలయంలో సీనియర్ సిటిజెన్స్ సమావేశం నిర్వహించారు. సీనియర్ సిటిజెన్స్ సంస్థ అధ్యక్షులు సిరసపల్లి కృష్ణారావు మాట్లాడుతూ కరోనా మహమ్మారి కారణంగా 2020లో కేంద్రం రైల్వే రాయితీలను నిలిపివేసందని, కరోనా తగ్గుముఖం పట్టి ఏళ్ల గడుస్తున్నా ఇంత వరకూ పునరుద్ధరించలేదన్నారు. రాయితీ లేకపోవటంతో సీనియర్ సిటిజన్స్ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వైద్యం, నిత్యావసర సరుకుల ఖర్చులు పెరిగిన నేపథ్యంలో ప్రయాణ ఖర్చులలో రాయితీ లేకపోటంతో పిల్లల వద్దకు వెళ్లటానికి కూడా ఆలోచించాల్సి వస్తుందన్నారు. దేశ జనాభాలో 10 శాతం ఉన్న సీనియర్ సిటిజెన్స్ సంక్షేమంపై నిర్లక్ష్య వైఖరి తగదన్నారు. తక్షణమే రాయితీని పునరుద్దరించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ కార్యదర్శి పి.భావన్నారాయణ మాట్లాడుతూ బ్రిటన్, కెనడా, జర్మనీ, జపాన్ దేశాలు వృద్ధుల ప్రయాణ అవసరాలు గుర్తించి ప్రత్యేక రాయితీని కొనసాగిస్తున్నాయని చెప్పారు. కేంద్రం ఇప్పటికైనా స్పందించాలన్నారు. సమావేశంలో సంస్థ సభ్యులు వెంకటరత్నం, వెంకటేశ్వర్లు ప్రసంగించారు.

మాట్లాడుతున్న కృష్ణారావు

ప్రజారోగ్య కార్మికులకు ఐటిసి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక రెవెన్యూ కళ్యాణ మండపంలో ఐటిసి ఎంఎస్‌కె, ఫినిష్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రజారోగ్య కార్మికులకు బుధవారం ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్, ఇంచార్జి సిఎంఒహెచ్ టి.వెంకటకృష్ణయ్య మాట్లాడుతూ నిత్యం వ్యర్థాలు తొలగింపు వంటి విధుల్లో ఉండే కార్మికులకు ఆరోగ్య సమస్యలు కూడా ఎక్కువగా వస్తుంటాయని, వారికి ఐటిసి ఎంఎస్కే, ఫినిష్ సొసైటీ ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్మికులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవటానికి ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ఇటువంటి మెడికల్ క్యాంప్‌లను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. పోస్టల్ డిపార్ట్మెంట్ మేనేజర్ సైదులు చౌదరి మాట్లాడుతూ కార్మికులకు తక్కువ ప్రీమియంతో ఎక్కువ ఉపయోగాలు లభించే కేంద్ర బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.అనంతరం కార్మికులకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐటిసి ఎంఎస్కే, ఫినిష్ సొసైటీ మేనేజర్ కే.నారాయణ, డాక్టర్ షేక్ అమిదా, శానిటరీ ఇన్స్పెక్టర్లు, ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

రేపటి నుండి ఆటోమ్యూటేషన్ విధానం అమలు

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వం ఆగస్ట్ 1 నుండి ఆస్తులకు ఆటో మ్యూటేషన్ అమలు చేయనున్నదని, నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్తులకు ఆటో మ్యూటేషన్‌ని ఆగస్ట్ 1 నుండి రాష్ట్రంలోని 17 కార్పోరేషన్లలో అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ విధానాన్ని ఇప్పటికే విజయవాడలో అమలుచేయగా అక్కడ సత్ఫలితాలు రావడంతో రాష్ట్రంలోని 17 కార్పొరేషన్లలోనూ ఆగస్ట్ ఒకటి నుంచి ఆస్తులకు ఆటో మ్యుటేషన్ విధానం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఆస్తులకు ఆటోమ్యుటేషన్ విధానంతో రిజిస్టేషన్ ప్రక్రియ వేగంగా పూర్తి కావటంతోపాటుగా సమయం కూడా ఆదా అవుతుందన్నారు. ఇప్పటి వరకూ ఆస్తుల మ్యుటేషన్ (ఆస్తుల బదలాయింపు) కోసం, ఆస్తులు కొనుగోలు చేసిన తర్వాత సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టేషన్ చేసుకున్న అనంతరం కార్పొరేషన్ ఆఫీసులో ఇంటిపన్ను, కుళాయి పన్ను, పేరు మార్పు కోసం మ్యుటేషన్ ఫీజుగా చలానా చెల్లించి, వార్డు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.సచివాలయంలో డాక్యుమెంట్లు పొందుపరచిన తర్వాత ఆర్ఐ, ఆర్వో లాగిన్, ఆ తర్వాత కమిషనర్ లాగిన్ వద్దకు దరఖాస్తు చేరు తుందన్నారు. ఈ ప్రక్రియ పూర్తి కావటానికి చాలా సమయం పడుతుందని, కొత్త విధానంతో కార్పొరేషన్ ఆఫీసు చుట్టూ తిరగాల్సిన పని ఉండదని చెప్పారు.ఆస్తుల కొనుగోలు తర్వాత సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ చేసుకునే సమయంలోనే రిజిస్ట్రార్ ఆఫీసులోనే మ్యుటేషన్ ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. దీని వలన సమయం ఆదా కావటంతో పాటుగా కార్పొరేషన్ ఆఫీసు చుట్టూ తిరగాల్సిన పని ఉండదని తెలిపారు.

నల్లమడ వాగు ఆధునీకరణ పనులు వెంటనే పూర్తి చేయాలి : రైతు సంఘం

ప్రజాశక్తి - పెదనందిపాడు

నల్లమడ వాగు ఆధునీకరణ పనులు, గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగింపు పనులు వెంటనే పూర్తి చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు కోరారు. బుధవారం ఆయన నల్లమడ వాగును పరిశీలించారు. ఈసందర్భంగా రామారావు మాట్లాడుతూ నల్లమడ వాగు పరిధిలో చిలకలూరిపేట నుంచి బాపట్ల వరకు సుమారుగా 52,000 ఎకరాలు ఆయకట్టు సాగులో ఉందని తెలిపారు. భారీ వర్షాలు ఎదురైనప్పుడు, వరద ముంపు వల్ల కట్టలు తెగి రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే నల్లమడ వాగు ఆధునికరణ పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు, నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు, నల్లమోతు రాజేంద్ర, జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, దేవరకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గార్లపాడు వద్ద నల్లమడ వాగును పరిశీలిస్తున్న నాయకులు రామారావు, తదితరులు

గుంటూరు

గురువారం 31 జులై 2025

కాప్స్‌రాక్స్ పల్నాడు జిల్లా కో-ఆర్డినేటర్‌గా మల్లికార్జునరావు

ప్రజాశక్తి - నకరికల్లు

కాప్స్ రాక్స్ పల్నాడు జిల్లా కోఆర్డినేటర్‌గా నకరి కల్లు గ్రామానికి చెందిన యర్రంశెట్టి మల్లికార్జున రావును నియ మించినట్లు కాప్స్‌రాక్స్ ఫౌండర్ పెద్దిరెడ్డి శివభాస్కర్ తెలిపారు. మల్లికార్జునరావు మాట్లాడుతూ గత ఎన్నికలలో కూటమి ప్రభుత్వ విజయానికి సోషల్ మీడియా వేదికగా కీలక భూమిక పోషించినట్లు తెలిపారు. తన మీద నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతలను, కాపు సామాజిక వర్గానికి కాప్స్ రాక్స్ ఫౌండేషన్ తరపున సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలో అనాథ మృతదేహానికి అన్నీ తామై మానవ సేవా సమితి స్వచ్ఛందసేవా సంస్థ అంత్యక్రియలు చేశారు వినుకొండలోని ఏనుగు పాలెం రోడ్డులో సాగరిక వైన్స్ సమీపంలో ఓ చెట్టు కింద గుర్తుతెలియని మహిళ మృతదేహం ఉందని సమా చారం తెలుసుకున్న పోలీసులు ప్రభుత్వాసుపత్రి లోని మార్చురీకి తరలించారు. విషయం తెలుసున్న మానవ సేవా సమితి అధ్యక్షులు పీవీ సురేష్ బాబు ప్రధాన కార్యదర్శి చామర్తి భవాని శంకర్, సభ్యులు లోకేష్, క్రాంతి, ఏసుబాబు, రవి, నాగేంద్రబాబు, మహేష్, వెంకట్రావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బ్రహ్మనాయుడు

రైతుకు అన్యాయం చేస్తోన్న కూటమి ప్రభుత్వం

మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

ప్రజాశక్తి - వినుకొండ

రైతుకు మద్దతు ధర విషయంలో కూటమి ప్రభుత్వం అన్యాయం చేసి రైతును నష్టపరిచిందని మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు విమర్శించారు. పట్టణంలోని వైసిపి కార్యా లయంలో బుధవారం వైసిపి అనుబంధ విభాగాల సభ్యులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వెల్లటూరు గ్రామంలో పేద కుటుంబాలకి చెందిన ఇళ్లను కూల్చివేయటం దారుణం అన్నారు. బాధితులకు జరిగిన అన్యాయాన్ని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లగా ఆర్థిక సాయం అందించినట్లు వెల్లడించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి విజయం సాధిస్తుందని జోస్యం పలికారు. పట్టణంలో అనేక విగ్రహాలు ఉండగా మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహాన్ని రాత్రికి రాత్రి తొలగించడం ఏమిటని ప్రశ్నించారు. వినుకొండ మున్సిపాలిటీలో ప్రజాధనం దోపిడీ జరుగుతుందని, రూ.44 లక్షలు నిధులు వస్తే నీళ్ల ట్యాంకర్లు, దొంగ లెక్కలతో బిల్లులు మార్చుకున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు, మందులు విక్రయించాలి

ప్రజాశక్తి - తెనాలి

రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు విక్రయించాలని త్రీ టౌన్ సిఐ ఎస్ రమేష్ బాబు డీలర్లను, వ్యాపారులను కోరారు. స్థానిక పోలీస్ స్టేషన్లో బుధవారం స్టేషన్ పరిధిలోని పురుగుమందులు, ఎరువుల, విత్తనాల డీలర్లు, వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించే రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, వ్యాపారమే పరమావధిగా కాకుండా రైతు శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు విక్రయించాలని కోరారు. సమావేశంలో ఎస్సై ప్రకాశరావు, మండల వ్యవసాయాధికారి సుధీర్‌బాబు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

మార్కెట్ యార్డు కమిటీ ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మార్కెట్‌యార్డ్ నియోజకవర్గ రైతులకు పట్టాభిషేకం అని ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే రామాంజనేయులు అన్నారు. బుధవారం ప్రత్తిపాడు నియోజక వర్గ కేంద్రంలో ప్రతిపాడు మార్కెట్ యార్డ్ కమిటీ ప్రమాణ స్వీకారం మహోత్సవం నిర్వహించారు. మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్‌గా బందలపాటి అమరేశ్వరి, వైస్ చైర్మన్‌గా శివ వరప్రసాద్ (బాబు)తో పాటు 17 మంది డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ మంత్రి మాకినేని పెద రత్తయ్య మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ ద్వారా నియోజక వర్గంలో రైతులకు మేలు జరగాలని సూచించారు. జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరావు మాట్లా డుతూ పదవులు వచ్చిన వారు మార్కెట్ యార్డ్ గురించి తెలుసుకొని రైతులకు ఏ విధంగా మంచి చేయగలుగు తామని సమావేశాలు పెట్టుకొని నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ గతంలో కోల్డ్ స్టోరేజ్ ప్రమాదాలు దృష్ట్యా మార్కెట్ పరిధిలో వంద మందికి ట్రేడ్ లైసెన్సులు ఇవ్వబోతున్నా మన్నారు. ప్రత్తిపాడు మార్కెట్ యార్డ్ పరిధిలో ఉన్న కోల్డ్ స్టోరేజ్ పన్నులు ప్రత్తిపాడు మార్కెట్ యార్డుకి చెల్లించాలని తెలిపారు. జనసేన నియోజక వర్గ పరిశీలకులు కొరపాటి నాగేశ్వరావు, రాష్ట్ర వ్యవసాయ శాఖ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, హెచ్‌ఆర్‌డి కోఆర్డినేటర్ సాహెబ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు అన్నబతిని జయలక్ష్మి, బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరు తిరుపతిరావు, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ మండల అధ్య క్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కెఎల్‌యులో అవగాహన సదస్సు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కెఎల్‌యు డీమ్డ్ యూనివర్శిటీలో ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్, కెఎల్ న్యాయ కళాశాల సంయుక్త అధ్వర్యంలో మహిళలు న్యాయ సహాయం పొందే హక్కుపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాది కోనేరు లాస్యప్రియ ముఖ్య అతిథిగా హాజరయ్యి ప్రసంగించారు. భారతదేశంలో మహిళలు వివిధ రంగాలలో అభివృద్ధి సాధించే క్రమంలో న్యాయ సహాయం పొందే హక్కు మూల స్తంభమని అన్నారు. దేశవ్యాప్తంగా మహిళలు గృహ హింస నుండి పని ప్రదేశాలలో వివక్ష, చట్టపరమైన, సామాజిక సవాళ్లను ఎదుర్కొంటున్న తరుణంలో, ఉచిత న్యాయ సహాయం హామీ సాధికారత, రక్షణకు శక్తివంతమైన సాధనంగా పని చేస్తుందన్నారు. పేదరికం, నిరక్షరాస్యత, సామాజిక కళంకం వంటి బహుళ అడ్డంకులను తరచుగా ఎదుర్కొనే మహిళలకు, ఈ హక్కు జీవనాధారంగా మారుతుందన్నారు. వర్శిటీ ప్రోవైస్‌చాన్సులర్ డాక్టర్ కె.రాజ శేఖర రావు, డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కెఆర్.ఎస్.ప్రసాద్, ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్ కన్వీనర్, అసోసియేట్ డీన్ డాక్టర్ కె.రూత్ రమ్య,ఫ్యాకల్టీ కో ఆర్డినేటర్ డాక్టర్ మెగా ఊజా పాల్గొన్నారు.

రైతులకు డ్రోన్లు అందజేత

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

నియోజక వర్గం పరిధిలోని గుంటూరు రూరల్ మండలం పొత్తూరు గ్రామ రైతులకు వ్యవసాయ యాంత్రీ కరణ పథకంలో భాగంగా శ్రీ విఘ్నేశ్వర కిసాన్ డ్రోన్ ఎఫ్‌ఎంబి గూప్ వారికి కిసాన్ డ్రోన్ బుధవారం అందజేశారు. రామాంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు మేలుచేయాలనే సదుద్దేశంతో పది లక్షలు విలువ కలిగిన డ్రోన్ ని 80శాతం సబ్సిడీతో కేవలం రూ.2 లక్షలు రైతు చెల్లించి కిసాన్ డ్రోన్ అందజేశారు.వ్యవసాయ అధికారి బుల్ల కిషోర్ మాట్లాడుతూ నిరుద్యోగులకు కిసాన్ డ్రోన్ పథకం ద్వారా ఉపాధి కలుగుతుందన్నారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధికార ప్రతినిధి కల్లూరి శ్రీనివాస్‌గా, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు మల్లేశ్వరరావు ,కూటమి పార్టీ నాయకులు, డ్రోన్ గ్రహీతలు కర్ర కోటేశ్వర రావు, రాఘవులు డ్రోన్ ప్రతినిధులు పృథ్వీ పాల్గొన్నారు.

కిసాన్ డ్రోన్ అందజేస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

పి4 సాహసోపేత నిర్ణయం : ఎమ్మెల్సీ ఆలపాటి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

బంగారు కుటుంబాలకు మార్గదర్శకులు ద్వారా ఆర్థిక చేయూత కల్పించడం కూటమి ప్రభుత్వం తీసుకున్న సాహసోపేత నిర్ణయమని కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళ వారం స్థానిక 32, 33, 34 వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఆలపాటి నిర్వహించారు. బాలాజీరావుపేట, రామలింగేశ్వరపేటలో ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్షిప్ ద్వారా ఆగస్టు 15 నాటికి ఐదు లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. ప్రజల నుంచి సేకరించిన సమస్యలు, అభిప్రాయలు, సూచనలను ఆధారాల రూపంలో ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా భవిష్యత్తు ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

జిల్లా పరిషత్ సీఈవో జ్యోతిబసు

ప్రజాశక్తి - పెదకాకాని

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా పరిషత్ సీఈవో జ్యోతిబసు అన్నారు.మండల పరిధిలోని అగతవరప్పాడు గ్రామాన్ని ఆయన సందర్శించి గ్రామ ప్రజలతో మాట్లాడారు. గ్రామ ప్రజలకు తడి,పొడి చెత్త నిర్వహణపై ఆయన పలు సూచనలు చేశారు. పారిశుద్ధ్య కార్మికులు తడి, పొడిచెత్త విధానాన్ని ఎలా అవలంబిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడీవో సిహెచ్ శ్రీనివాసరావు,పంచాయతీ అధికారి మీనాక్షి, పెదకాకాని పంచాయతీ అధికారి ప్రసాదరావు పాల్గొన్నారు.

రైతులకు వ్యవసాయ విద్యార్థుల అవగాహన

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి మండలం కాజా గ్రామంలో కోనేరు లక్ష్మయ్య యూనివర్సిటీ వ్యవసాయ విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల్లో ప్రాక్టికల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ రావెప్ కార్య క్రమంలో గ్రామ చిత్రపటాన్ని బుధవారం గ్రామంలోని శివాలయం వద్ద ప్రదర్శించారు. రైతులకు పిఆర్‌ఏ విధానాలు వివరించారు. రైతులకు, విద్యార్థులకు, గ్రామస్తులకు, గ్రామం గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. రైతులతో నేరుగా పని చేసి, వ్యవసాయ సమస్యలను అర్థం చేసు కోవడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు నవీన, సౌమ్య, శ్రావణి, యామిని, సారిక, త్రివేద, అభిషా, భవ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్జెడి జె.పద్మ

వారాంతపు పరీక్షలు నిర్వహించండి : ఆర్‌జెడి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఇంటర్మీడియట్ విద్యార్థులకు వారాంతపు కంపిటీటివ్ పరీక్షలు నిర్వహించాలని, దీనికి సంబంధించిన ప్రశ్న పత్రాలు ఇంటర్ బోర్డ్ పంపిస్తుందని ఆర్జెడి జె.పద్మ అన్నారు. వినుకొండ రోడ్డులోని పల్నాడు జిల్లా ఇంటర్మీ డియట్ విద్యా శాఖాధికారి కార్యాలయంలో బుధవారం పల్నాడు జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్ జూనియర్ కళాశాల ప్రిన్సి పాళ్లతో రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆర్జెడి జె.పద్మ సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ తరగతి గదుల లో అధ్యాపకులు, విద్యార్థులు సెల్‌ఫోన్‌లను ఉపయోగించరాదన్నారు. జిల్లా ఇంటర్మీ డియట్ విద్యాధికారి నీలావతి దేవి మాట్లాడుతూ అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులతో విద్యార్థుల పురోగతిపై చర్చించాలని తెలిపారు. గుంటూరు ఆర్ఐఓ సునీతా మాట్లాడుతూ ఈ విద్య సంవత్సరం ఇంట ర్మీడియట్ బోర్డు ప్రవేశ పెట్టిన సంస్కరణల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

స్నాతకోత్సవంలో వీసీ గంగాధర్‌ను సన్మానిస్తున్న అధ్యాపకులు

ఎంఎరెడ్డి ఫార్మసీ కళాశాలలో స్నాతకోత్సవం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలంలోని పెట్లూరివారిపాలెం గ్రామంలో ఏఎంరెడ్డి స్మారక ఫార్మసీ కళాశాలలో బుధవారం స్నాతకోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ కె. గంగాధర్‌రావు, డాక్టర్ అమిత్ అస్నానా హాజరై మాట్లాడారు. ఫార్మసీ రంగం ఇప్పుడే కాదు, భవిష్యత్తులో కూడా ప్రజా రోగ్యానికి కేంద్ర బిందువుగా మారుతుందన్నారు. ఫార్మాసిస్టుగా కాకుండా, పరిశోధకులుగా, పరిశ్రమల లో నూతన మార్గదర్శకులుగా ఎదగవచ్చని తెలిపారు. కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీని వాస్ రెడ్డి మాట్లాడుతూ ఏఎం రెడ్డి స్మారక ఫార్మసీ కళాశాలలో విద్యార్థుల విజయం మా విజయంగా భావిస్తామని తెలిపారు. విద్యార్థులకు డిగ్రీలు, మెడల్స్ అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.భార్గవ భూషణ్‌రావు, విభాగాధిపతులు, అధ్యాపకులు,తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - తెనాలి

మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం గురువారం ఉదయం 11:30 గంటలకు కౌన్సిల్ హాలులో నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక బుధవారం తెలిపారు. 37 అంశాలతో కూడిన అజెండాపై చర్చ, ఆమోదానికి సభ్యులు విధిగా హాజరు కావాలని ఆమె కోరారు.

మల్లేశ్వరస్వామి ఆలయ హుండీల లెక్కింపు

ప్రజాశక్తి - పెదకాకాని

మండల కేంద్రమైన పెదకాకానిలోని మల్లేశ్వర స్వామి వారి హుండీల లెక్కింపు కార్యక్రమం బుధవారం జరిగింది. ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ మాట్లాడుతూ గడచిన 120 రోజులు కానుకల హుండీ ద్వారా ఆదాయం రూ. 64,92,250లు, అన్నదానం హుండీ ద్వారా రూ. 3,13,782లు వచ్చిందని, బంగారం 63.5 గ్రాములు, వెండి 795 గ్రాములు, విదేశీ కరెన్సీ 623 అమెరికన్ డాలర్లు వచ్చాయన్నారు.హుండీల లెక్కింపునకు దేవదాయశాఖ పర్యవేక్షణాధికారిగా సహాయ కమిషనర్, జ్యువెలరీ వెరిఫికేషన్ అధికారి సైదమ్మ బాయి పర్యవేక్షణలో లెక్కింపు జరిగిందని, హుండీ లెక్కింపు నందు దేవస్థాన ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్, కార్యాలయ సిబ్బంది, కెనరా బ్యాంక్ సిబ్బంది, సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - నకరికల్లు

రోడ్డు దాటుతున్న గుర్తు తెలియని వ్యక్తిని అతివేగంగా వస్తున్న కారు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఎస్సై సురేష్ తెలిపిన వివరాల ప్రకారం చల్లగుండ్ల రాజు హోటల్ వద్ద సుమారు 50 సంవత్సరాల వయసు గల గుర్తు తెలి యని వ్యక్తి రోడ్డు దాటుతుండగా పిడుగురాళ్ల నుండి నరసరావుపేట వెళుతున్న కారు అతి వేగం గా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం క్షతగాత్రుడిని 108లో నరసరావు పేటలోని ఏరియా వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందు తూ బుధవారం మృతి చెందారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మా సంతకాలతో రుణం తీసుకున్నారని ఫిర్యాదు

ప్రజాశక్తి - తుళ్లూరు

మా ప్రమేయం లేకుండా సంతకాలు చేసి బ్యాంకు నుంచి రుణాలు తీసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డ్వాక్రా సభ్యులు పోలీసు లకు బుధవారం ఫిర్యాదు చేశారు. మండల పరిధి లోని వెంకటపాలెం గ్రామానికి చెందిన సుప్రజా మహిళా సంఘం సభ్యులు తమకు న్యాయం చేయా లని ఫిర్యాదులో కోరారు. నూతలపాటి ప్రేమలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు సుప్రజా మహిళా సంఘం సభ్యులు 10 మంది బ్యాంక్ నుంచి రూ 20 లక్షలు రుణం తీసుకున్నారు. ఒక్కొక్కరు రూ లక్షా 80వేలు లు చొప్పున పంచుకున్నారు. రూ 2 లక్షలు పొదుపు నిమిత్తం బ్యాంకులో జమ చేశారు. 2022 జనవరి ఒకటి నుంచి ప్రతినెలా రూ 6,100లు రుణ వాయి దాలు బ్యాంకుకు చెల్లిస్తున్నారు. 2024 డిసెంబర్ ఒకటికి మొత్తం రుణం చెల్లించామని ఫిర్యాదులో పేర్కొన్నారు. రుణ వాయిదాలు పూర్తిగా చెల్లించినా బ్యాంకు నుంచి రూ.15 లక్షల42 వేల739లు చెల్లించాలని సభ్యులకు నోటీసులు వచ్చినట్లు ఫిర్యాదులో తెలిపారు. యానిమేటర్ సమాధానం, మరో ఇద్దరు మా ప్రమేయం లేకుండా సంతకాలు చేసి రూ 3లక్షల 40వేలు తీసుకున్నారని ఈ అక్రమా లపై ప్రశ్నిస్తే తిట్టడంతో పాటు మీ పేర్లు రాసి ఆత్మహత్య చేసుకుంటామని బెదిరిస్తున్నారని, విచారించి తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

పి-4లో ప్రవాస భారతీయులు భాగస్వామ్యం

ప్రజాశక్తి తెనాలి : రాష్ట్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలనకు చేపట్టిన పి 4 కార్యక్రమంలో పట్టణానికి చెందిన ప్రవాస భారతీయులు డాక్టర్ బాబు ఆర్ వడ్లమూడి భాగస్వామి కానున్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆయన ఆత్మీయంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పి 4 కార్యక్రమంలో భాగస్వామి కావాలని సూచించిన నేపథ్యంలో ఆయన బుధవారం రూరల్ గ్రామం కొలకలూరు పర్యటనలో ఉన్న రాష్ట్ర పౌరసరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్ ను కలిశారు. తన తల్లిదండ్రుల పేరిట స్థాపించిన విజయ అండ్ వివిఎల్ ఫౌండేషన్ పి4 లో భాగస్వామి కానుందని మంత్రికి తెలియ జేశారు. కార్యక్రమంలో సంస్థ కోశాధి కారి తుమ్మల కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

రేపు నీటి సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రేపు (శుక్రవారం) నరసరావుపేట పట్టణ మంచినీటి సర ఫరా ఉండదని మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. రామిరెడ్డిపేట, రావిపాడు రోడ్డులోని ప్రధాన పైపులైనులకు లీకులు ఏర్పడటంతో మర మ్మతులు చేపట్టాల్సి ఉన్నందున శుక్రవారం ఉదయం, సాయం త్రం నీటి సరఫరా ఉండదని తెలిపారు. శాంతినగర్, నకరికల్లు మంచినీటి చెరువులకు నీటిని ఫిల్లింగ్ పెట్టి ఆగస్ట్ 2న అనగా శనివారం నుండి యదావిధిగా మంచినీరు సరఫరా అవు తుందనీ, ప్రజలు నీటిని పొదుపుగా వాడుకొని పురపాలక సంఘానికి సహకరించాలని కోరారు.

మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

మానవ అక్రమ రవాణాను అరికడదాం

ప్రజాశక్తి - అమరావతి

ఈరోజు ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గుడ్‌షెప్పర్డు కాన్వెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అమరావతి మండల తహ శీల్దార్ డానియల్ విచ్చేసి జెండా ఊపి ర్యాలీని ప్రారం భించారు. ర్యాలీ పల్లోటి జూనియర్ కాలేజ్ నుండి ప్రారం భమై చార్మినార్ సెంటర్ వరకు కొనసాగింది. ర్యాలీ లో సెయిం ట్ అగస్టీన్ స్కూల్ పల్లోటి జూనియర్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమా వేశానికి బత్తుల బాబు అధ్యక్షత వహించి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా సామాజిక దురాచారం అన్నారు. సిస్టర్ యాంటో, సిస్టర్ దయానా, లక్ష్మణ్ మాట్లాడారు. అక్రమ రవాణాకు గురైన వారు టోల్ ఫ్రీ నెంబర్ 1098, 181, 100కు సమాచారం అందిం చాలన్నారు. జన చైతన్య సమితి ప్రతి నిధి దాసరి బెన్నీబాబు ఏహెచ్‌టి పల్నాడు టీం డిసిపిఓ యూనిట్ ప్రశాంతి సంస్థ సిబ్బంది అగస్టిన్ స్కూల్, కాలేజీ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అతిథులు పేర్కొన్నారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినో త్సవం సందర్భంగా నీడ్స్ ఆధ్వర్యంలో స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో బుధవారం ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా దిశ పోలీస్‌స్టేషన్ సిఐ సుహాసిని పాల్గొని సభికులనుద్దేశించి మాట్లా డారు. అంగన్వాడి కార్యకర్తలు ప్రతి కిషోర్ బాలుడు, బాలికలపై శ్రద్ధ కనపరచి, వారంతా ఎటువంటి ఇబ్బందులకు గురికా కుండా చిన్నప్పటి నుండి అవగాహన కల్పించాలని కోరారు. సిఐ సుహాసిని కొన్ని యథార్థ సంఘటనలకు సంబంధించి అవగా హన కల్పించారు. డిసిపిఓ శౌర్యులు మాట్లాడారు. సిటీ పివో మాణిక్యరావు మాట్లాడుతూ గ్రామాలలో పిల్లలు అక్రమ రవాణాకు గురికాకుండా ప్రతి కుటుంబాన్ని చైతన్య పరచాలని కోరారు. నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధినేత ప్రేమ నందం ఆధ్వర్యంలో ఆర్గనైజర్ రవికుమార్, ఇశ్రాయేలు, డిసిపిఓ శౌరీ లు, సిడిపిఓ జోజమ్మ, ఏసిడిపిఓ మాణిక్యారావు, సూపర్వైజర్లు జోష్నా, మేరీగోల్డ్, గౌస్య అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

31 లోపు బీమా చేయించుకోండి

ఏవో పాపకుమారి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

రైతులు ఈనెల 31వ తేదీలోపు పంటలను బీమా చేయిం చుకోవాలని మాచర్ల మండల వ్యవ సాయ అధికారి డి.పాప కుమారి రైతులకు సూచించారు. బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం లో ఆమె మాట్లాడుతూ పత్తి, మిరప, కంది పంట లకు జూలై 31 వ తేది లోపు, వరి పంటకు ఆగస్టు 15వ తేది లోపు పంటల బీమా చెల్లించాలని తెలి పారు. అర్బన్, మండల రైతు సోదరులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలి పారు. కార్యక్రమంలో మాచర్ల వ్యవసాయ విస్తరణాధికారి. ఎం. మార్కండేయులు, రైతు సేవాకేంద్రాల సిబ్బంది బి.అంజి నాయక్, జి.ప్రతాప్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - యలమంద

నరసరావుపేట మండలంలోని యల్లమంద గ్రామంలోని బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఐ. శాంతి పాల్గొని, పంట వేసిన రైతులు గురువారం లోగా బీమా తప్పని సరిగా చేయించుకోవాలన్నారు. బ్యాంకు నుంచి పంట రుణం పొందిన రైతులు వారు రుణం తీసుకునే సమయంలో బీమా ప్రీమియం మొత్తాన్ని రైతుల నుంచి తీసుకుని వారే బీమా కంపెనికి జమ చేస్తారని బీమా పరిహారం వచ్చిన సమయంలో ఆ బీమా మొత్తాన్ని నేరుగా వారి ఖాతాలకు జమ చేస్తారన్నారు. బ్యాంకుల నుంచి రుణం తీసుకోని, పంట రుణాలు తీసుకోని వారు సచివాలయాలు, మీసేవ, రైతుసేవ కేంద్రాలలో నమోదు చేసుకోవాలన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

మండలంలోని గోకనకొండ నాగులవరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించుట జరిగినది. మండల వ్యవసాయ అధికారి జి.వరలక్ష్మి మాట్లా డుతూ కంది, మిరప, వరి పంటలు సాగు చేసిన రైతులు

రైతులకు సూచనలిస్తున్న ఏవో పాపకుమారి

కామన్ సర్వీస్ సెంటర్‌లో పొలంపాస్ బుక్, ఆధార్ కార్డు, పంట విత్తిన సర్టిఫికేట్ లతో పంటల బీమా కొరకు నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. రైతు సేవా కేంద్రంలో సబ్సిడీ వరి విత్తనాలు (కిలో రూ.5 చొప్పున) సిద్ధంగా ఉన్నాయని రైతు సోదరులు ఈ అవకాశం ఉపయోగించు కోవాలని తెలియ జేశారు. రైతులు జీవన ఎరువులు వాడకం ద్వారా రసాయనకి ఎరువుల మీద పెట్టే ఖర్చును తగ్గించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినుకొండ వ్యవసాయ విస్తరణాధికారి ఆరిఫ్ గోకనకొండ రైతు సేవా కేంద్ర అధికారి చాందిని రైతు సోదరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

ప్రత్తిలో పచ్చ దోమ నివారణకు తగు చర్యలు తీసుకోవా లని పెదకూరపాడు మండల వ్యవసాయాధికారి డి.కృష్ణయ్య కోరారు. బుధవారం మండలంలోని కాశీపాడు, తమ్మవరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రత్తి పంట పొలాలలో పచ్చదోమకు 5శాతం వేప గింజల కాషాయం లేదా 1500 పీపీఎం వేపనూనె 5 మి లీ లీటర్ నీటికి చొప్పున లేదా ఆర్థిక నష్ట పరిమితి దాటితే ఎసిపేట్ 1.5 గ్రాముల లీటర్ నీటికి చొప్పున పిచికారి చేసు కోవాలని కోరారు. వ్యవసాయ విస్తరణ అధికారి శివ పార్వతి, రైతు సేవా కేంద్ర సిబ్బంది సాయి ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

జంట హత్య కేసులో ప్రధాన నిందితుల అరెస్టు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణంలోని శ్రీనిధి హోటల్ సమీపంలో ఈనెల 23న కిడ్నాప్‌కు గురై బాపట్ల జిల్లా సంతమాగులూరు గ్రామ సమీపంలో చోటు చేసుకున్న జంట హత్యల కేసులో ప్రధాన నిందితులను నరసరావుపేట మొదటి పట్టణ పోలీ సులు ఈ నెల 27న అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఆర్థిక వివాదాల నేపథ్యంలో ఈనెల 23న పట్టణంలో బెంగ ళూరుకు చెందిన తండ్రీ కొడుకులు వీరస్వామిరెడ్డి, ప్రశాంత్ రెడ్డిను అనిల్‌రెడ్డి, బాదం మాధవ రెడ్డి, గడ్డం రఘురాం రెడ్డి కిడ్నాప్ చేసి హతమార్చినట్లు కేసు నమోదయింది. కిడ్నాప్ జరిగిన ప్రదేశం నరసరావుపేట హత్య జరిగిన ప్రదేశం బాపట్ల జిల్లా సంతమాగులూరు కావడంతో దర్యాప్తు ప్రక్రియ క్లిష్ట తరంగా మారింది. పోలీసు ఉన్నతాధికారులు కేసును నరస రావుపేట మొదటి పట్టణ పోలీస్ స్టేషన్‌కి బదిలీ చేశారు. కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పల్నాడు జిల్లా ఎస్‌పి కంచి శ్రీనివాసరావు, నరసరావుపేట డిఎస్‌పి కె.నాగేశ్వరరావు ఆధ్వ ర్యంలో సిఐలు ఎం.వి చరణ్, హైమారావు, బి సుబ్బా నాయుడు, పి రామకృష్ణ నేతృత్వంలో ఎస్సైలు హరిబాబు, వంశీకృష్ణ ప్రత్యేక బృందాలు గా బొంబాయి వెళ్లి మూడు రోజుల వ్యవధిలోనే ప్రధాన నిందితులైన బాదం మాధవరెడ్డి, గడ్డం రఘురాం రెడ్డి, గడ్డం నాగిరెడ్డి, గడ్డం గోపిరెడ్డి, గడ్డం ఇంద్ర సేనారెడ్డిను ఈనెల 27న బొంబాయిలో అదుపులోకి తీసుకుని నరసరావుపేట తరలించి ఈనెల 30న మొదటి అదనపు జూనియర్ సివిల్ న్యాయ అధికారి ఆవుల సలోమి ఎదుట హాజరు పరచగా రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కేసులో పోలీసులు ఇప్పటివరకు మొత్తం 13మందిని నింది తులుగా పేర్కొన్నారు. గతంలో అనిల్ రెడ్డిని అరెస్టు చేశారు ప్రస్తుతం ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు.

లోకేష్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

యువగళం పాదయాత్రలో జీవో నెంబర్ 107,108లను రద్దు చేస్తానని లోకేష్ ఇచ్చిన హామీ గుర్తుందా అని వైయస్సార్ సీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ ప్రశ్నించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో 17 మెడికల్ కాలేజీలను మంజూరు చేసి అందులో ఐదు మెడికల్ కాలేజీలను ప్రారంభించారన్నారు. మెడికల్ సీట్లకు సంబంధించిన ఫీజులను మెడికల్ కాలేజీ డెవలప్‌మెంట్ కోసం డైరెక్ట్‌గా హెల్త్ అండ్ ఫ్యామిలీ అకౌంట్‌కి డిపాజిట్ అయ్యేలా ఆనాటి వైసిపి ప్రభుత్వం జీవో జారీ చేసిందనీ, యువగళం పాదయాత్రలో తాము అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఆ జీవోను రద్దు చేస్తామన్నా లోకేష్, 400 రోజులైనప్పటికీ ఉలుకూ పలుకూ లేదని ఎద్దేవ చేశారు. ఇప్పుడు మళ్లీ ఎంబిబిఎస్ కౌన్సిలింగ్ ప్రక్రియ జరుగుతోందని ఇప్పటికైనా లోకేష్ ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలనీ, బేషరతుగా జగన్మోహన్ రెడ్డికి లోకేష్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఖైదీలతో మాట్లాడుతున్న సివిల్ జడ్జి విజయ్‌కుమార్‌రెడ్డి

ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఖైదీలు సత్ప్రవర్తనతో మెలిగి భవిష్యత్తులో నేర ప్రవృత్తి లేకుండా జీవించాలనిసత్తెనపల్లి మండల న్యాయసేవాధికార కమిటీ ఛైర్మన్, సత్తెనపల్లి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వి.విజయ్ కుమార్ రెడ్డి సూచించారు. సత్తెనపల్లి పట్టణంలోని సబ్ జైలును న్యాయమూర్తి బుధవారం సందర్శించారు. ఉప కారాగారంలో పరిసరాలను పరిశీలించి అనంతరం అక్కడ ఉన్న ముద్దాయిలకు అందుతున్న ఆహారం, వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. వారు ఏయే కేసుల్లో రిమాండ్‌లో ఉన్నారు. కొందరికి న్యాయవాది నియమించుకునే స్తోమత లేని వారికి ఉచిత న్యాయసహాయం అందిస్తామని అన్నారు. న్యాయమూర్తి వెంట ప్యానల్ న్యాయవాది బి.ఎల్ కోటేశ్వరరావు, ఉపకారగార సూపరెంటెంట్ వెంకటరత్నం ఉన్నారు.

డీలర్ల సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణదేవరాయ

పురుగుమందు డీలర్లతో సమావేశం

ప్రజాశక్తి - నకరికల్లు

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల వ్యవ సాయశాఖ అధికారి దేవదాసు ఎరువులు విత్తనాల పురుగు మందు డీలర్లతో బుధవారం సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణదేవ రాయ హాజరయ్యారు. ఆయన డీలర్లతో మాట్లాడుతూ ఆథరైజ్డ్ డిస్ట్రిబ్యూటర్ ద్వారానే పురుగు మందులు కొనుగోలు చేయా లన్నారు. స్టాక్‌రిజిస్టర్, బిల్ బుక్స్ స్టాక్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు జారీ చేయు విక్రయ రసీదులపై రైతు కొనుగోలు చేసిన పంట రకం, లాట్ నెంబర్ కొనుగోలుదారుని, అమ్మకందారుని సంతకం తప్పనిసరిగా ఉండేలా డీలర్లు చూసు కోవాలన్నారు. మండల డీలర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సాంబశివరావు, వైస్‌ప్రెసిడెంట్ అంజిరెడ్డి, డీలర్లు పాల్గొన్నారు.

తనిఖీలు నిర్వహిస్తున్న వ్యవసాయాధికారులు

ఎరువులు అధిక ధరలకు అమ్మితే చర్యలు

జిల్లా వ్యవసాయ అధికారి ఎం.జగ్గారావు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎరువులను ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరలకు అమ్మి తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి ఎం.జగ్గారావు హెచ్చరించారు. బుధ వారం పట్టణంలోని ఎరువుల గోడౌన్లను జగ్గారావు ఆకస్మిక తనిఖీ చేసి ఎరువుల నిల్వలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రైతులకు రసాయన ఎరువులు యూరియా, ఎంఓపి భాస్వరం కాంప్లెక్స్ అన్ని ఎరువులు రైతులకు సరిపడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎరువులను అధిక ధరల కు అమ్మితే దుకాణం లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరిం చారు. ఆయన వెంట వ్యవసాయ సహాయ సంచాలకులు కెవి శ్రీనివాసరావు, మండల వ్యవసాయాధికారి ఐ.శాంతి, వెంకట్రావు ఉన్నారు.